ప్రజాపక్షం
జిల్లా అనుబంధం
కరీంనగర్ సిరిసిల్ల పెద్దపల్లి జగిత్యాల నిర్మల్
ఆదిలాబాద్ మంచిర్యాల నిజామాబాద్ కామారెడ్డి
గురువారం | 25 | జులై | 2024
పేజీలు 6

# ముగ్గురు నిందితులు అరెస్టు

**ప్రజాపక్షం / రాజన్న సిరిసిల్ల ప్రతినిధి :** రెండు గంజాయి కేసులో ముగ్గురు నిందితులను అరెస్టు చేసి, రిమాండ్‌కు తరలించినట్లు సిఐ మొగిలి తెలిపారు. సిరి సిల్ల రూరల్ సర్కిల్ కార్యాలయంలో ఎస్.ఐ సుధాకర్ తో కలసి వివరాలు వెల్లడించారు. సిఐ మొగిలి మాట్లాడుతూ ఇల్లంతకుంట మండలానికి చెందిన వివేక్, వేణు అనే ఇద్ద రు వ్యక్తులు గంజాయి తాగడానికి అలవాటు పడి తంగళ పల్లి గ్రామానికి చెందిన క్రాంతి వద్ద గంజాయి కొనుగోలు చేసి అట్టి గంజాయి తాగుతూ మిగిలిన గంజాయి అమ్మ డానికి వివేక్, వేణు ఇద్దరు వ్యక్తులు తంగాళపల్లిమండలం లోని అంబగుడి వద్దకి వస్తున్నారన్ననమ్మదగినసమా చారం మేర కు ఇద్దరు వ్యక్తులను నిన్నటి రోజున మధ్యాహ్నం సమయంలో అదుపులోకి తీసుకొని వారి వద్ద నుండి 200 గ్రాముల గంజాయి స్వాధీనం చేసుకొని వారిని విచారించగా వారు తంగాళపల్లి గ్రామానికి చెందిన క్రాంతి వద్ద వారికి అవసరం ఉన్నప్పుడల్లా కొను గోలు చేసి తగగా మిగిలిన గంజాయి అమ్ముకుంటున్నాం అని చెప్పగా , తంగాళపల్లి ఎస్.ఐ సుధాకర్ తన సిబ్బందితో నిన్నటి మధ్యాహ్నం సమయంలో క్రాంతి ఇంట్లో తనిఖీ చేపట్టి అక్రమంగా సాగు చేస్తున్న గంజాయి మొక్క స్వాధీనం చేసుకొని. ముగ్గురు గంజాయి నిందుతులను రిమాండ్ కి తరలించినట్లు సిరిసిల్ల రూరల్ సి.ఐ మొగిలి తెలిపారు. ప్రజలు ఎవరైనా గంజాయికి సంబంధించిన సమాచారం అందించగలరని కోరారు.

# రెండు పడక గదుల ఇండ్లపై సమీక్ష



**ప్రజాపక్షం / రాజన్న సిరిసిల్ల ప్రతినిధి :** జిల్లాలోని ఆయా నియోజకవర్గాల్లో రెండు పడక గదుల ఇండ్లపై కలెక్టర్ సందీప్ కుమార్ ఝా సమీక్ష సమావేశం బుధవారం నిర్వహించారు. రెండు పడక గదుల ఇండ్లపై జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని కాన్ఫరెన్స్ హాలులో పంచాయతీ రాజ్, ఆర్అండ్‌బి, వివిధ శాఖల ఇంజినీరింగ్ అధికారులతో మాట్లాడారు. జిల్లాలోని ఆయా మండలాల వారీగా చేపట్టిన నిర్మాణాలు ఎన్ని..? పూర్తి అయ్యాయో వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఇక్కడ అదనపు కలెక్టర్ ఖీమ్యానాయక్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ రాధాభాయ్, పంచాయతీ రాజ్ ఈఈ భూమేష్, ఆర్అండ్‌బీ ఈఈ నాగరాజు, టిఎస్ఈడబ్ల్యు ఐడిసి ఈఈ అనిత సింగనాథ్, హౌసింగ్ శాఖ డిఈ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# భూసేకరణ వేగవంతం

## గౌరవెల్లి ప్రాజెక్టు పనులపై సమీక్ష

### జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

**ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధిః** గౌరవెల్లి ప్రాజెక్టుకు సంబంధించిన భూ సేకరణ పనులు వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అధికారులను ఆదేశించారు. బుధవారం కరీంనగర్ కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో ఇరిగేషన్ అధికారులు ఎన్డీసితో భూ సేకరణ పనులపై జిల్లా కలెక్టర్ సమీక్షించారు. చిగురుమామిడి, సైదాపూర్ మండలాల్లో భూ సేకరణ పనులు ఎంత వరకు వచ్చాయి. ఇంకా ఎన్ని ఎకరాలు భూసేకరణ చేయాల్సి ఉంది? ఎప్పటి వరకు పూర్తి చేస్తారు? ఇబ్బందులున్న చోట తీసుకుంటున్న చర్యలు ఏంటి? అని అధికారులను జిల్లా కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సంధర్బంగా భూసేకరణపై పలు అంశాలను దిశా నిర్దేశం చేశారు. గౌరవెల్లి ప్రాజెక్టుకు సంబంధించిన భూ సేకరణ పనులు చిగురుమామిడి, సైదాపూర్ మండలాల్లో వేగంగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఎక్కడ ఎలాంటి జాప్యం జరగకుండా ఎప్పటికప్పుడు అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు.




ఎక్కడైనా ఇబ్బందులు ఉన్న చోట అధికారులు వెళ్లి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. మంత్రి పొన్నం ప్రభాకర్ భూ సేకరణ పనులపై ప్రత్యేక దృష్టి సారించారని తెలిపారు. ఈ మేరకు అధికారులు భూసేకరణ పూర్తి చేసి త్వరగా పనులు చేపట్టేలా చూడాలని సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ లక్ష్మి కిరణ్, ఎల్ ఎండి ఈఎంసి శంకర్, ఎల్ఎండి ఎస్ఈ శివకుమార్, ఎస్‌డిసి కిరణ్ ప్రకాష్ తదితరులున్నారు.

# విధుల్లో నిర్లక్ష్యం తగదు

### అడిషనల్ కలెక్టర్ ఫైజన్అహ్మద్

**ప్రజాపక్షం/తానూర్ :** మండలంలోని వివిధ గ్రామాలను బుధవారం అదనపు కలెక్టర్ ఫైజన్ అహ్మద్ సందర్శించారు.గ్రామ పంచాయతీ కార్యాలయంతో పాటు, ప్రభుత్వ పాఠశాలను సందర్శించారు.అనంతరం నర్సరీ డంపింగ్ యార్డ్,లను పరిశీలించారు.తడి,పోడి చెత్త వేరు వేరుగా డంపింగ్ యార్డులో నిలువ చేయాలన్నారు. పంచాయతీ సిబ్బంది విధుల్లో నిర్లక్ష్యం చేయవద్దని సూచించారు.రోడ్లు శుభ్రంగా ఉంచాలని డ్రైనేజీల నిర్వహణలో నిర్లక్ష్యం చేయవద్దన్నారు.ఆయనను బోర్గం మాజీ కో ఆప్షన్ మెంబెర్ చంద్రకాంత్ యాదవ్,గ్రామ



స్తులు ఘనంగా సన్మానించారు.ఆయన వెంట ఎంపీడీవో అబ్దుల్ సమాద్,ఎంపీఓ మోహన్ సింగ్,ఎంపిఓ గంగాధర్,పంచాయతీ కార్యదర్శులు,తదితరులు పాల్గొన్నారు.

# గాడి తప్పిన పంచాయతీ వ్యవస్థ



**ప్రజాపక్షం/నిజాంసాగర్ః** గ్రామపంచాయతీ సర్పంచులు, మండల జడ్పీటీసీల పదవీ కాలం ముగియడంతో ప్రభుత్వం ప్రత్యేకాధికారులను నియమించింది. గ్రామాల్లో ఎక్కడి సమస్యలు అక్కడే అన్నట్లుగా తయారయ్యాయి. నిజాంసాగర్ మండలపరిషత్ కార్యాలయం ఉదయం 10.30 గంటలు దాటినా తాళాలు తెరుచుకోవడం లేదని, గృహజ్యోతి పథకం ఆన్‌లైన్ కొరకు కార్యాలయానికి వచ్చిన లబ్దిదారులు పేర్కొంటున్నారు. అధికారుల తీరు ఇలా ఉంటే ఉద్యోగుల పరిస్థితి ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. అధికారులు, ఉద్యోగుల పనితీరు గురించి ఎంపీడీఓ గంగాధర్‌ను ప్రజాపక్షం ప్రతినిధి వివరణ కోరగా ఆలస్యంగా వచ్చిన సిబ్బందిపై శాఖపరమైన చర్యలు తీసుకుంటామని సమాధానమిచ్చారు.

# పౌష్టికాహారంతోనే జీవన మనుగడ




మొయిన్ పేజీల్లో

# లాభాల నుండి 35శాతం ఇవ్వాలి

**ప్రజాపక్షం/మందమర్రి :** మందమర్రి ఏరియా వర్క్‌షాప్‌లో ఎఐటియూసి మందమర్రి బ్యాంచ్ సెక్రటరి శైలేంద్ర సత్యనారాయణ సందర్శించారు. వర్క్ షాప్‌ఓ ఉద్యోగుల సమస్యలను తెలుసుకుని డివైజిఎం నాగరాజు నాయక్ దృష్టికి తీసుకెళ్లారు. వర్క్‌షాప్ కార్మికుల మిషన్ షాపు చేస్తున్న వారికి ప్లే డే పరిధి పెంచడం, కాంట్రాక్టు స్వీపర్స్ కాలపరిమితి ముగిసినందున చెత్త పేరుకు పోవడం గ్యారేజ్ సెక్షన్ నందు నీరు నిలవడంతో కార్మికులకు జారిపోవడం, తదితర సమస్యలపై డివైజిఎంకు దృష్టికి తీసుకెళ్లగా పరిష్కరిస్తామని మాట ఇచ్చినట్లు వారు తెలిపారు. ఈ ఆర్థిక సంవత్సరం వచ్చే నిక లాభాల నుండి 35 శాతం వాటా ఇవ్వాలని, స్థానిక ఎన్నికల ముందు




ఇచ్చిన వాగ్దానాలైన పెర్క్స్‌పై ఇన్కమ్ టాక్స్ సొంతి కల సాకారం పరిష్కారం చేయాలని కోరారు. ఎఐటియుసి మందమర్రి బ్రాంచ్ సెక్రటరి శైలేంద్ర సత్యనారాయణ, వైస్ ప్రెసిడెంట్ భీమనాథుని సుదర్శన్ సహాయ కార్యదర్శి సోమిశెట్టిరాజేష్,ఏరియా నాయకులు పెద్దపెల్లి బానయ్య, టేకుమట్ల తిరుపతి, శ్రీనివాస్, రాజేశం పాల్గొన్నారు.

# రైతు బీమాకు దరఖాస్తు చేసుకోవాలి



ప్రజాపక్షం/కాగజ్‌నగర్ రూరల్ : కొత్త పట్టాదారు రైతులు 2024 జూన్ 28 వరకు పట్టా పాస్ పుస్తకం వచ్చి ఇంత వరకు రైతు భీమా చేసుకోని రైతులు రైతు భీమాకు దరఖాస్తు చేసుకోవాలని వ్యవసాయ విస్తరణ అధికారి యువరాణి అన్నారు. బుధవారం కాగజ్‌నగర్ మండలంలోని బోడెపల్లి గ్రామంలో రైతులను దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎఇఒ యువరాణి మాట్లాడుతూ కొత్తగా పట్టా పాస్ పుస్తకం వచ్చి ఆధార్ కార్డులో 18 సంవత్సరాల నుండి 59 సంవత్సరాల వయస్సు ఉన్న రైతులు భీమాకు దరఖాస్తు చేసుకునేందుకు అర్హులని అన్నారు. రైతులు దరఖాస్తు ఫారంతో పాటు రైతు పట్టెదారు పాసుపుస్తకం, రైతు ఆధార్ కార్డు, నామిని ఆధార్‌కార్డు జిరాక్స్ కాపీలతో దరఖాస్తు అందజేయాలని అన్నారు. ఆగస్టు 5 చివరి తేది కావున అర్హులైన రైతులు గడువులోగా దరఖాస్తు చేసుకోవాలని కోరారు. అదే విధంగా గతంలో రైతు భీమా చేసుకున్న రైతుల ఆధార్ కార్డు వివరాలలో చేర్పులు మార్పులు ఉన్న లేకపోతే నామిని చనిపోయిన కొత్త నామిని మార్పు కొరకు దరఖాస్తు చేసుకోవాలని అన్నారు. ఈనెల 30వ తేదీ వరకు వివరాలు మార్చుకోవచ్చని అన్నారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతులు పాల్గొన్నారు.

## చట్టాలపై అవగాహన




ప్రజాపక్షం /బాన్సువాడ : విద్యార్థులు చిన్ననాటి నుండి చట్టాలపై న్యాయ అవగాహన కలిగి ఉండాలని పట్టణ సిఐ కృష్ణ అన్నారు. బుదవారం బాన్సువాడ మండలంలోని బోర్లం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు సైబర్ నేరాలపై, ఇన్‌స్టాగ్రామ్, లోన్ యాప్, చట్టాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమ్మాయిలకు 18 ఏళ్ళు నిండకముందే వివాహం చేయడం చట్టరీత్యా నేరమని, ఆడపిల్లలను వేధించిన వారిపై ఫోక్సర్ చట్టం ద్వారా కఠిన చర్యలు తీసుకోబడతాయని, ఆడపిల్లలను వేదించిన అసభ్యంగా ప్రవర్తించినా షీ టీం సభ్యులకు లేదా 100 డయల్ చేసి సమస్యలు తెలియజేయాలన్నారు. పరిచయం లేని వ్యక్తులతో జాగ్రత్తగా ఉండాలన్నారు. ఫోన్ చేసిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామన్నారు. విద్యార్థులు తమ తల్లిదండ్రులకు సైబర్ నేరాలపై అవగాహన కల్పించాలని ఎటువంటి లింకులను ఓపెన్ చేసి మోసపోవద్దని తెలపాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు పద్మా శ్రీనివాస్, సరిత, నరసింహచారి, ఆనంద్, రాజు, అయ్యాల సంతోష్, సంగమేశ్వర్, శ్రావణ్, గంగాధర్, తేజ, జ్యోతి, విద్యార్థులు పాల్గొన్నారు.

## 26న గుర్తు తెలియని వాహనాల స్క్రాప్‌కు వేలం

ప్రజాపక్షం/ఆసిఫాబాద్ ప్రతినిధి : కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్‌లలో యజమానులు తీసుకోకుండా ఉన్న గుర్తు తెలియని వాహనాల స్క్రాప్‌ను ఈనెల 26 శుక్రవారం వేలం వేయనున్నట్లు జిల్లా ఎస్‌పి డివి శ్రీనివాస రావు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని ఆయా పోలీస్‌స్టేషన్‌లలోని గుర్తు తెలియని వాహనాలను ఆసిఫాబాద్ ఎఆర్‌హెడ్ క్వార్టర్స్‌కి తరలించినట్లు తెలిపారు. మొత్తం జిల్లా వ్యాప్తంగా 31 వాహనాలను ఎఆర్‌హెడ్ క్వార్టర్స్ నందు వేలం వేయాలని నిర్ణయించామని అన్నారు. ఆసక్తి గల వారు శుక్రవారం ఉదయం 9 గంటలకు హాజరు కావాలని అన్నారు. ఇతర వివరాల కోసం ఎం.టి విభాగం ఆర్‌ఐ అంజన్న 8712670517 నెంబర్‌ను సంప్రదించాలని సూచించారు.

## ఆశా కార్యకర్త కుటుంబాన్ని ఆదుకోవాలి

ప్రజాపక్షం/దండేపల్లి : మండలంలోని నర్సాపూర్ గ్రామంలో ఆశా వర్కర్ తీగల శ్యామల అనారోగ్యంతో మృతిచెందిందని ఆశా వర్కర్ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని సిఐటియూ నాయకులు అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 19 సంవత్సరాలుగా విధులు నిర్వహించి గత సంవత్సరం 2023 ను ఒడి అనారోగ్య బారిన పడిందని దీంతో స్థానిక వైద్య ఆరోగ్యశాఖ అధికారులు ఆశా కార్యకర్త శ్యామల చిన్న కూతురు సుస్మితతో ఒక సంవత్సరం ఆశా కార్యకర్తగా పనులు చేయించుకున్నారన్నారు. ప్రభుత్వ డెలివరీల కోసం మంచిర్యాలకు వెళ్లడం, పల్స్‌పోలియో డ్యూటీలు, గ్రామంలో సర్వేలు అన్ని కూడా చేసి రిపోర్ట్స్ సుస్మితపై అధికారులకు పంపిందని ఆశా కార్యకర్త శ్యామల అనారోగ్యంతో గత నెల జూన్‌లో మృతిచెందిందన్నారు. కలెక్టర్, డిఎంఅండ్‌హెచ్‌ఓలు స్పందించి శ్యామల కూతు రు సుస్మితను ఆశా వర్కర్‌గా నియమించాలని కోరారు.

## గ్రామ అభివృద్ధి కమిటీ నూతన కార్యవర్గం



ప్రజాపక్షం /మల్లాపూర్ : మండలంలోని రేగుంట గ్రామ అభివృద్ధి కమిటీ నూతన కార్యవర్గాన్ని బుధవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ మేరకు గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడిగా మోతే రమేష్, ఉపాధ్యక్షుడిగా కాటిపెల్లి నారాయణ, ప్రధాన కార్యదర్శిగా దేవ రాజం, కోశాధికారిగా నరేష్, సంయుక్త కార్యదర్శిగా మహిపాల్ రాజు బషీర్ గంగారం లతోపాటు కార్యవర్గ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన అధ్యక్షుడు రమేష్ మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి ఎన్నుకున్న సభ్యులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. గ్రామాభివృద్ధికి తోడ్పాటు అందిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామాభివృద్ధి కమిటీ సభ్యులు రమేష్, నరసయ్య, హనుమంతు, నరసయ్య, శంకర్, బ్రహ్మయ్య, రమేష్, సుధాకర్, అరుణ్ తదితరులు ఉన్నారు.

## మహిళల రక్షణే షీటీం ప్రధాన లక్ష్యం

ప్రజాపక్షం/ఆసిఫాబాద్ ప్రతినిధి : మహిళల రక్షణే షీ టీం ప్రధాన లక్ష్యమని షీ టీం ఇంచార్జి ఆర్. వెంకటేశ్వర్ అన్నారు. బుధవారం జిల్లా ఎస్‌పి డివి శ్రీనివాస రావు ఆదేశబూల మేరకు అడిషనల్ ఎస్‌పి ప్రభాకర్ రావు పర్యవేక్షణలో ఆసిఫాబాద్ డివిజన్ పరిధిలోని చైతన్య జూనియర్ అండ్ డిగ్రీ కాలేక్‌లో విద్యార్థిని, విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా షీటీం ఇంచార్జి మాట్లాడుతూ మహిళలు హింస, ఈవిటీజింగ్, సైబర్ క్రైమ్‌లకు ఎవరైనా గురి అయినట్లయితే వెంటనే షీ టీంను సంప్రదించాలని సూచించారు. బాధితుల యొక్క వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందని, వీలైనంత త్వరగా వారికి న్యాయం చేకూరితందుకు పోలీస్‌శాఖ ప్రయత్నిస్తుందని అన్నారు. ముఖ్యంగా సామాజిక మాధ్యమాలైన ఫేస్‌బుక్, వాట్సాప్, ఇన్స్టగ్రాం వంటి వాటిని వినియోగంలో చాలా జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. ఏదైనా అత్యవసర సమయంలో డయల్ 100కు కాల్ చేయాలని పేర్కొన్నారు. షీటీం ఆసిఫాబాద్ ఫోన్‌నెం. 8712670564ను సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మహిళా సాధికారత కేంద్రం జిల్లా మిషన్ కో ఆర్డినేటర శాదర, జెండర్ స్పెషలిస్ట్ రాణి, సఖీ సిఎ మమత, కేస్ వర్కర్ శ్రీనిధి, ప్రిన్సిపల్ కె. శ్రీనివాస్, కరెస్పాండెంట్ ఎస్. రాజశేఖర్, డబ్ల్యూహెచ్‌సి సునిత, డబ్ల్యూపిసి స్వప్న, విద్యార్థులు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో మడేలయ్యకు మొక్కులు



ప్రజాపక్షం/శ్రీరాంపూర్ : నస్పూర్ మున్సిపల్ పరిధి శ్రీరాంపూర్ కాలనీ అరుణక్కనగర్ లోని మడేలయ్య ఆలయం వద్ద రజక కులస్థులు వారి కులదైవం మడేలయ్యకు అత్యంత భక్తిశ్రద్ధలతో మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా బుధవారం రజక సంఘం మండల అధ్యక్షుడు దొడ్డిపట్ల రవీందర్, కార్యదర్శి పుట్టపాక తిరుపతి మాట్లాడుతూ మా కులస్థులందరికి దైవ సమానమైన మడేలయ్యకు కుటుంబ సభ్యులతో కలిసి భక్తితో మొక్కులు సమర్పించడం సంతోషంగా ఉందని పేర్కొన్నారు. ఏడాదికి ఒకసారి కుల దైవాన్ని కొలిచే ఈ వేడుకల్లో దేశ ప్రజలందరూ సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని మా దైవాన్ని వేడుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ కమిటి అధ్యక్షుడు పున్న బక్కయ్య,కార్యదర్శి అన్నారం మహేష్, సారయ్య, రాజయ్య, దుర్గయ్య, చందు, బక్కయ్య, ముత్తయ్య, తిరుపతి, శంకర్, రాజేష్, మొండి పాల్గొన్నారు.

## కాలం చెల్లిన ఉత్పత్తుల అమ్మకాలు

ప్రజాపక్షం/ శ్రీరాంపూర్ : కాసులకు కక్కుర్తి పడి నాణ్యత ప్రమాణాలను పాటించకుండా ప్రజల అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకుని కొంతమంది దుకాణం దారులు కాలం చెల్లిన ఉత్పత్తుల అమ్మకాలు చేపడుతూ ప్రజలను అనారోగ్యాల బారిన పడేస్తున్నారు. ప్రభుత్వం నిబంధనల ప్రకారం ఆహార ఉత్పత్తులను తయారు చేసే కంపెనీలు తయారీ తేది సమయంతో పాటు గడువు తేదీన సైతం ముద్రిస్తుంది. ఆ పిదప ఉత్పత్తులను కంపెనీలు వ్యాపారంలో భాగంగా డీలర్, హోల్‌సేల్, రిటైల్ అమ్మకందారులకు సరఫరా చేస్తుంది. అట్టి ఉత్పత్తులను దుకాణందారులు కంపెని ముంద్రించిన గడువు తేదీలలోపు మాత్రమే విక్రయించాలి. కానీ కొంత మంది అమ్మకం దారులు కాలం చెల్లిన ఆహార ఉత్పత్తులను చిన్న పిల్లలకు, అమాయక ప్రజలకు విక్రయిస్తూ వారిని అనారోగ్యాల బారిన పడేస్తున్నారనే వాదనలు వినిపిస్తున్నాయి. ప్రభుత్వం ప్రత్యేకంగా నియమించిన సంబంధిత అధికారులు తరచుగా ఆహార ఉత్పత్తుల అమ్మకాలు చేపడుతున్న దుకాణాలలో నాణ్యతలపైన తనిఖీలు చేస్తే చాలా వరకు ఉపయోగకరంగా ఉంటుందని పలువురు అభిప్రాయపడుతున్నారు.

## మహలక్ష్మి ఆలయంలో పూజలు

ప్రజాపక్షం / మెట్ పల్లి : పట్టణంలో మహాలక్ష్మి ఆలయంలో కాంగ్రెస్ పార్టీ కోరుట్ల నియోజకవర్గ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగ్ రావు, బుధవారం అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి పట్టు వస్త్రాలు గాజులు సమర్పించి మొక్కు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమ్మవారి దయవల్ల తెలంగాణ ప్రజలు సుఖః సంతోషాలలో ఉండి వర్షాలు బాగా పడి పంటలు అధికంగా దిగుబడి రావాలని అమ్మవారిని వేడుకున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు జెట్టి లింగం, కౌన్సిలర్ మర్రి సహదేవ్, పిప్పర లత రాజేష్, తమ్మలపల్లి రాంప్రసాద్, యూత్ అధ్యక్షుడు జెట్టి లక్ష్మ ణ్, తెడ్డు ఆనంద్ సురక్ష, తదితరులు పాల్గొన్నారు.

## మలిదశ ఉద్యమకారుల సమస్యలపై పోరాడుతా...



ప్రజాపక్షం /బాన్సువాడ : బాన్సువాడ పట్టణ శివారులోని కొయ్యగుట్టలోని అమరవీరుల స్థూపానికి మంగళవారం జిల్లా అధ్యక్షుడు భూమేష్ నివాళులు అర్పించారు. బాన్సువాడ పట్టణానికి మొదటిసారి విచ్చేసిన మలిదశ ఉద్యమకారుల జిల్లా అధ్యక్షుడు భూమేష్‌కు ఉద్యమకారులు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఉద్యమకారుల సమస్యలపై ప్రొఫెసర్ కోదండరాం, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లి సమస్యలు పరిష్కరిస్తానన్నారు. కార్యక్రమంలో నియోజకవర్గ ఇన్‌చార్జి గంగాధర్ దేశ్‌ముఖ్, మండల అధ్యక్షుడు మాసాని శేఖర్ రెడ్డి, ఉడుత గంగాధర్, చందు, కాల్వ శ్యామ్, దేవేందర్ రెడ్డి, సాయిబాబా, పందిరి శ్రీనివాస్, భాస్కర్ గౌడ్, చందర్ తదితరులు పాల్గొన్నారు.

## కార్యకర్త కుటుంబానికి పరామర్శ



ప్రజాపక్షం / బాన్సువాడ : బాన్సువాడ మండలంలోని కొత్తబాద్ గ్రామానికి చెందిన బిజెపి కార్యకర్త నవీన్ గౌడ్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడంతో బుధవారం బిజెపి నియోజకవర్గ నాయకులు శ్రీనివాస్ గార్గే వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సాయం అందజేశారు. కార్యకర్త కుటుంబానికి అండగా ఉంటానని ఆయన హామీ ఇచ్చారు. కార్యక్రమంలో బిజెపి నాయకులు దాకయ్య, ముత్యాల సాయిబాబా, రాజాసింగ్, శ్రీనివాస్, మహేశ్, జీవన్, గణేష్, సురేష్, బాలరాజు, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

## ఆపిల్ కిడ్స్ విద్యార్థుల బోనాల వేడుకలు



**ప్రజా పక్షం/రామగిరి :** పెద్దపల్లి జిల్లా కమాన్ పూర్ మండల కేంద్రంలోని ఆపిల్ కిడ్స్ పాఠశాల విద్యార్థులు బుధవారం ఘనంగా బోనాల పండుగ ఉత్సవ వేడుకలు నిర్వహించారు.స్థానిక ఆఫీల్ కిడ్స్ పాఠశాల నుండి బోనాలతో అమ్మవారి, పోతారాజు లతో పాటు వివిధ వేషాధారణాలతో విద్యార్థులు బస్టాండ్ వద్ద గల అంబేద్కర్ విగ్రహం వరకు ప్రదర్శన చేశారు. చిన్నారుల వేశాధారణాలు ఆకట్టుకున్నాయి. ప్రతి సంవత్సరం ఆషాడ మాసంలో బోనాల పండుగను పాఠశాలలో విద్యార్థులతో నిర్వహించడం జరుగుతుందని కరస్పాండెంట్ చదువు వెంకట్ రెడ్డి తెలిపారు. విద్యార్థి విద్యార్థులకు అమ్మవారు ఏలాంటి ఆపదలను రాకుండా చూడాలని అదేవిధంగా మంచి విద్యాభ్యాసాన్ని ప్రసాదించాలని కోరుకుంటూ బోనాల జాతర ఉత్సవాన్ని నిర్వహిస్తుంటామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ రాజమణి, గౌతమి, పద్మ, సన, జేబా,రజిత పాల్గొన్నారు.

## తమపై ఆరోపణ చేయడం సరికాదు

**ప్రజాపక్షం/సుల్తానాబాద్ :** సుల్తానాబాద్ మండలం మియాపూర్ గ్రామానికి చెందిన కాస సంతోష్ అనే వ్యక్తి సోమవారం రాత్రి కూల్ డ్రింక్ లో ఎలుకల మందు కలుపుకొని తాగుతున్న వీడియోను చిత్రీకరిస్తూ తమపై ఆరోపణ చేయడంసరికాదనివైన్‌షాప్‌యజమాని దుగ్యాల సంతోష్‌రావు అన్నారు. దుగ్యాల సంతోష్ రావు మాట్లాడుతూ ఆరు నెలల కిందట తమ వైన్ షాప్‌లో లిక్కర్ ను తీసుకువెళ్లి అమౌంటు ఇవ్వక ఇబ్బందుల గురి చేస్తున్నాడని,అమౌంట్ అడిగితే వైన్ షాప్ సిబ్బంది పైన దురుసుగా మాట్లాడుతున్నాడని తెలిపారు. కొన్ని సంవత్సరాల నుండి ప్రభుత్వఅనుమతులతో న్యాయపరంగా మద్యం దుకాణాలను నడుపుతున్నామని నాతో పాటుగా మా సిబ్బంది పైన ఇలాంటి దుష్ప్రచారం చేయడం అర్థరహితమని అన్నారు.

# సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

**ప్రజాపక్షం/ ఇచ్చోడ :** సీజనల్ వ్యాధుల పట్ల గ్రామీణ ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలనీ స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి హెల్త్ అసిస్టెంట్ రాథోడ్ కైలాశ్ అన్నారు. బుధవారం మండలంలోని దుబార్ పేట గ్రామంలో ఉచిత వైద్య శిబిరంను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రస్తుత వాతావరణ పరిస్థితుల్లో డెంగీ, డయేరియా, మలేరియా వ్యాధులు ప్రబలే అవకాశం ఎక్కువగా ఉందని, దీనిపై గ్రామాల వారీగా వైద్య శిబిరాలను ఏర్పాటు చేస్తూ అవగాహన కల్పిస్తున్నామని ఆయన పేర్కొన్నారు. గ్రామంలో



సుమారు 55 మంది గిరిజనులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఆరుగురికి రక్త పరీక్షలు నిర్వహించగా జ్వరంతో బాధపడుతున్నారని గుర్తించారు. వీరికి మందు బిళ్లలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం సుధారాణి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బదిలీపై వెళ్తున్న పంచాయతీ కార్యదర్శికి సన్మానం

**ప్రజాపక్షం / ఇబ్రహీంపట్నం :** జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలం వర్ష కొండ గ్రామపంచాయతీ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శిగా కె రాకేష్ విధులు నిర్వర్తించి ఇటీవలే బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా బదిలీపై వెళ్లిన పంచాయతీ కార్యదర్శి రాకేష్ ను గ్రామ తాజా మాజీ సర్పంచ్ దొంతుల శ్యామల తుకారాం, తాజా మాజీ ఉపసర్పంచ్ మంగిపల్లి లక్ష్మణ్ తో పాటు మాజీ వార్డు మెంబర్లు శాలువాతో ఘనంగా సత్కరించి అభినందనలు తెలిపారు. అనంతరం మాజీ ఉప సర్పంచ్ దొంతుల శ్యామల తుకారం మాట్లాడుతూ తమ పదవి కాలంలో మాకు వెన్నంటే ఉండి గ్రామపంచాయతీ కార్యదర్శిగా గ్రామానికి పలు సేవలు అందించి బదిలీపై వెళ్తున్న కే రాకేష్ సేవలు అభినందనీయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్లు



చెక్కిళ్ల దశరథ్ గౌడ్, సల్వల గంగాధర్, తాండ్ర వెంకటి, నాయకులు బాయ్ లింగారెడ్డి, మామిడి సురేష్ రెడ్డి, దోమకొండ చిన్న రాజన్న, బొల్లెవేన శంకర్, జంగ విజయ్, దగ్గుల అశోక్, యూత్ సభ్యులు మహిళా సంఘాల అధ్యక్షులు, వివో ఏలు, అంగన్వాడి టీచర్లు, ఏఎన్ఎం లు, ఆశా వర్కర్లు, గ్రామపంచాయతీ సిబ్బంది,

## డిగ్రీ కళాశాలలో స్పాట్ అడ్మిషన్లు

**ప్రజాపక్షం / ధర్మపురి :** జగిత్యాల జిల్లా ధర్మపురి పట్టణంలోని మహాత్మ జ్యోతి ఫ్యూలే తెలంగాణ వెనుకబడిన తరగతుల గురుకుల రెసిడెన్షియల్ పురుషుల డిగ్రీ కళాశాలలో బి.ఏ, బిఎస్సీ, బికాం, బిఎస్సీ, బిజెడ్‌సి ఇంగ్లీష్ మీడియం కోర్సులలో ప్రవేశాలకు (స్పాట్ అడ్మిషన్స్)దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ఆర్సీవో మోనెనీ అంజలి కుమారి, కళాశాల ప్రిన్సిపాల్ ఎలగొండ రాధాకిషన్ ఒక ప్రకటనలో తెలిపారు.అర్హులైన విద్యార్థులు సంబంధిత ఒరిజినల్ ధ్రువపత్రాలతో ఈనెల 31లోపు కలశాలలో చేరవచ్చని తెలిపారు. నాణ్యమైన విద్యతోపాటు ఉచిత భోజన వసతి, పాఠ్యపుస్తకాలు, దుస్తులు అందిస్తున్నట్లు తెలిపారు.

## జర్నలిస్టులను బెదిరించిన వారిపై చర్య తీసుకోవాలి



**ప్రజాపక్షం/బైంసా :** అదిలాబాద్ టీవీ9 స్టాఫర్ నరేష్ ను బెదిరించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు కంది శ్రీనివాస్ రెడ్డి అనుచరులపై చర్య తీసుకోవాలని టిడబ్ల్యూజేఎఫ్ జిల్లా అధ్యక్షుడు పుప్పాల దేవిదాస్,టియుడబ్ల్యూజే రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ప్రమోద్ రెడ్డి డిమాండ్ చేశారు.బుధవారం జర్నలిస్టు సంఘాల ఆధ్వర్యంలో బైంసాలో ఆర్డీవో కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించి ఆర్డీవోకు వినతిపత్రం అందించిన సందర్భంగా వారు మాట్లాడారు.రాజకీయ వార్తలు రాస్తే ఇష్టనుసారంగా వ్యవహరించిండం సరికాదన్నారు.ఇకనైనా తీరు మార్చుకోవాలని లేని పక్షంలో తీవ్ర పరిణామాలు ఉంటాయని హెచ్చరించారు.వారిపై తక్షణమే పోలీసులు కేసు నమోదు చేసి చర్య తీసుకోవాలని లేనిపక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలను ఉధృతం చేస్తామన్నారు.నిరనస కార్యక్రమంలో ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు అంతా పాల్గొన్నారు.

# వంతెన నిర్మాణ పనుల పరిశీలన

**ప్రజా పక్షం / ఇబ్రహీంపట్నం :** జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలంలోని యామాపూర్, ఫకీర్ కొండాపూర్ గ్రామాల మధ్య నిర్మాణంలో ఉన్న వంతెన నిర్మాణ పనులనుబుధవారం కాంగ్రెస్ పార్టీ కోరుట్ల నియోజకవర్గ ఇన్చార్జ్ జువ్వాడి నర్సింగారావు పరిశీలించారు.



ఈ సందర్భంగా రెండు గ్రామాల మధ్యన ఉన్న లో లెవెల్ వంతెనను హై లెవెల్ వంతెనగ నిర్మాణం పనులు జరుగుతున్నాయి. రెండు గ్రామాల ప్రజల రాకపోకలకు బ్రిడ్జి పక్క నుండిసదరుకాంట్రాక్టర్ తాత్కాలిక రోడ్డు నిర్మాణం చేపట్టారు. విస్తరంగా కురుస్తున్న వర్షాలతో తాత్కాలిక రోడ్డు వరదలకు కోతకు గురై రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. కోతకు గురైన తాత్కాలిక రోడ్డును జువ్వాడి నర్సింగరావు పరిశీలించి వంతెన నిర్మాణ పనులను వేగవంతంగా పూర్తి చేయాలని సదరు కాంట్రాక్టర్ కు సూచించారు. అనంతరం మండలంలోని తిమ్మాపూర్ గ్రామంలో మాజీఎంపీపీ నేరెళ్ల దేవేందర్ కాలికి గాయం కాగా ఆయనను జువ్వాడి నర్సింగరావు పరామర్శించారు. కాంగ్రెస్ మండల అధ్యక్షులు గూడా శ్రీకాంత్ రెడ్డి, ఎస్సీ సెల్ మండల అధ్యాక్షులు దూదిగాం గంగాధర్,కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు ఎలాల జలపతి రెడ్డి , సింగిల్ విండో చైర్మన్ బాస శ్రావణ్,క్యాతం తిరుపతి రెడ్డి, గడ్డం శంకర్‌రెడ్డి, గంగారెడ్డి, ఏలేటి జనార్ధన్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి,బండి రాజేష్ , ఎలాల వెంకట్‌రెడ్డిఉన్నారు.

## ట్రైనీ ఎఫ్‌బిఒల సందర్శన



**ప్రజాపక్షం/నేరడిగొండ :** రాష్ట్రంలోని దూలపల్లి ట్రైనింగ్ సెంటర్ లో నూతనంగా రిక్రూట్ అయిన అటవీ శాఖ ట్రైని ఎఫ్.బి.ఓ లను బుధవారం ఏసిడి రామ్మోహన్,అధ్వర్యంలో 35వ బ్యాచ్ కి చెందిన 33 మంది నూతన అధికారులను క్షేత్రస్థాయి పర్యటనకు,కుంటల జలపాతం,సిరిచెల్మా అటవీ ప్రాంతాన్ని,కవ్వలు పులుల అభార్యాన్ని, బఫర్ జోన్ ల గురించి అటవీ క్షేత్రలలో ఏ విధంగా ఉండాలో ఎఫ్ఆర్ఓ గణేష్,ట్రైనీ అధికారులకు వివరించడం జరిగిందని పేర్కొన్నారు.

## బాధిత కుటుంబానికి పరామర్శ

**ప్రజాపక్షం/రామగిరి :** రామగిరి మండలం రామయ్య పల్లె గ్రామ శాఖ అధ్యక్షుడు బావు రాయమల్లు,బావు కత్తెరశాల తల్లి ప్రథమ వర్ధంతి కార్యక్రమానికి బుధవారంరామగిరి మండలం కాంగ్రెస్ పార్టీ నాయకులు చిత్రపటానికి నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తొట్ల తిరుపతి యాదవ్, జిల్లా ఉపాధ్యక్షుడు తోట చంద్రయ్య,రామగిరి మండలకాంగ్రెస్అధ్యక్షుడు రోడ్డ బాపన్న, మాజీ సర్పంచ్ తీగల సమ్మయ్య ,మాజీ సర్పంచ్ దేవునూరి రజిత శ్రీనివాస్ ,మాజీ సర్పంచ్ ఎరుకలబాబురావు, ఉపసర్పంచ్ మొగలి నరేష్ యాదవ్ ఉన్నారు.

# మాజీ మంత్రి కెటిఆర్‌కు అభినందనలు

**ప్రజాపక్షం/కాసిపేట :** బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారకరామారావు జన్మదిన వేడుకలను కాసిపేట మండలంలోని కొండాపూర్ యాప వద్ద మాజీ జడ్‌పిటిసి పల్లె చంద్రయ్య, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు బొల్లు రమణారెడ్డి ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించారు. బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు కేక్‌కట్ చేసి ఒకరికొకరు పంచుకున్నారు.మాజీ ఎంపిటిసి కుండ మత్తుల రామచందర్, మాజీ సర్పంచ్‌లు అజ్మీర తిరుపతి, కుడ్మెత విజయలక్ష్మి పెంటు, మండల పార్టీ సెక్రటరి మోటూరి వేణు, వైస్ ప్రెసిడెంట్ దుర్గం శేఖర్, సీనియర్ నాయకులు వాసుదేవ్, లంక లక్ష్మణ్, మాజీ ఉప సర్పంచ్‌లు పోడేటి సుమన్ గౌడ్, ఆడే జనార్ధన్, రాజేష్, నాయకులు మంగా శ్రీకాంత్, భీంరావు, రమేష్‌పాల్గొన్నారు.

కేటీఆర్ జన్మదినం పేదింటికి శుభదినం

**పెద్దపల్లి ప్రతినిధి :** జయ్యారం గ్రామంలో గత నెల రోజుల క్రితం చనిపోయిన తాళ్ల వెంకటేష్ అనారోగ్యంతో మరణించడంతో పాటు వారి ఇల్లు కూడా కూలిపోవడం జరిగిందని జయ్యారం గ్రామ కార్యకర్తలు బిఆర్ఎస్ నాయకులు కార్మిక నేత కౌశిక హరి తెలియజేయగా వారికి అండగా ఉంటానని మాట ఇవ్వడం జరిగింది. ఇచ్చిన మాట ప్రకారం తెలంగాణ రాష్ట్ర మాజీ మంత్రివర్యులు బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీ కల్వకుంట్ల తారక రామారావు జన్మదినం పురస్కరించుకొని ఆ నిరుపేద కుటుంబానికి 50 వేల రూపాయల నగదు తో పాటు ఇల్లు నిర్మాణానికి కావలసిన మెటీరియల్ అందజేశారు.

**రామగిరి :** పెద్దపల్లి జిల్లా కమాన్ పూర్ మండలకేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో బుధవారం బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రివర్యులు కల్వకుంట్ల తారకరామారావు జన్మదిన వేడుకలను బీ.ఆర్. ఎస్ మండల పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కమాన్ పూర్ మండల బీఆర్ఎస్ పార్టీ యూత్ అధ్యక్షుడు బొమ్మగాని అనిల్ గౌడ్, సిద్ధిపల్లె మాజీ సర్పంచ్ తాటికొండ శంకర్, మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ గుర్రం లక్ష్మి మల్లు, మండల మహిళ విభాగం అధ్యక్షురాలు పొన్నం రాజేశ్వరి, బీఆర్ఎస్ నాయకులు జాబు సతీష్, బొల్లపల్లి శంకర్ గౌడ్, నవీన్ కుమార్, చొప్పరి శ్రీనివాస్, మబ్బు హరికృష్ణ, తోట రాజ్ కుమార్, సాన సురేష్, అడువాల మధునయ్య, ఆవునూరి మొడయ్యతదితరులు పాల్గొన్నారు.

**సుల్తానాబాద్ :** యువతకు స్ఫూర్తి యువ నాయకులు తెలంగాణ రాష్ట్ర తొలి ఐటీ పరిశ్రమల శాఖ మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు అని బి.ఆర్.ఎస్ మాజీ ఎంపీపీ పొన్నమనేని బాలాజీ రావు, మాజీ ఎంపీటీసీ సూరా శ్యామ్అన్నారు. గురువారం మండల కేంద్రంలోని నెహ్రూ విగ్రహం వద్ద మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. గర్రెపల్లి సింగిల్ విండో చైర్మన్ జూపల్లి సందీప్ రావు, మాజీ ఎంపీపీ పాల రామా రావు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బుర్ర శ్రీనివాస్ గౌడ్, బి ఆర్ ఎస్ పట్టణ అధ్యక్షులు పారుపెల్లి గుణపతి, రేవెల్లి తిరుపతి, పసిడ్ల సంపత్, శీలం శంకర్, గొట్టం మహేష్, సాజిద్, మమ్మద్ రఫీక్,బోయిని రాజమల్లయ్య, గందే మల్లికార్జున్, సతీష్, ఆరపల్లి రాకేష్, కాంపల్లి రాజు, బైరగోని ప్రభాకర్ గౌడ్ పాల్గొన్నారు.

**చందుర్తి :** మాజీ మంత్రి కేటీఆర్ జన్మదిన వేడుకలు చందుర్తి మండల కేంద్రంలోని పురగిరి క్షత్రియ పెరిక సంఘ భవనంలో బుధవారం బిఆర్ఎస్ మండల అధ్యక్షులు మ్యాకల ఎల్లయ్య ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కేటీఆర్ జన్మదినాన్ని పురస్కరించుకొని కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు.

# పగటిపూట వెలుగుతున్న వీధి దీపాలు

**ప్రజాపక్షం/నేరడిగొండ** :మండలంలోని నారాయణపూర్ గ్రామపంచాయతీ పరిధిలో గత ఆరు నెలల నుండి విద్యుత్ దీపాలు పట్టపగలే నిరంతరాయంగా వెలుగుతున్నాయని గ్రామ ప్రజలు తెలిపారు.పంచాయతీల పాలకమండలు రద్దయిన తర్వాత స్పెషల్ ఆఫీసర్ల పర్యవేక్షణలో గ్రామపంచాయతీలను నడుపుతున్నారు.నిరంతరాయంగా పట్టపగలు వెలుగడం వల్ల ప్రభుత్వం ధనాన్ని వృధా చేస్తున్నారని అంటున్నారు.ఇదే పంచాయతీ పరిధిలోని నారాయణపూర్ లో పట్టపగలు వెలుగుతున్నాయి.గౌలగూడలో రాత్రి కూడా వెలగడం



లేదు ఇదేమీ పరిస్థితి అని ప్రజలు ఆవేదన చెందుతున్నారు.గౌలీగూడలో గత నెల రోజుల నుండి విద్యుత్ బల్బులు లేక చిమ్మ చీకట్లో గ్రామ ప్రజలు వర్షాకాలంలో రాత్రిలో బయటకు వెళ్లలేకుండా ఊరంతా చిమ్మ చీకట్లో గడపడం జరుగుతుందని తెలిపారు.చుట్టుపక్కల పారిశుద్ధ్య లోపం పంచాయతీ సిబ్బంది నిర్వహించడం లేదని ఉన్న అధికారులు పట్టించుకోవడంలేదని గ్రామ ప్రజలు వాపోయారు. పంచాయతీసెక్రెటరీ సంబంధిత అధికారులు ఏమాత్రం పట్టించుకోవడంలేదని తెలిపారు.ఇప్పటికైనా అధికారులు స్పందించి సమస్యలను పరిష్కరించాలని కోరుతున్నారు.

## 28న జిల్లా 7వ మహాసభ

### పిఒడబ్ల్యూ జిల్లా నాయకురాలు రజిత

**ప్రజాపక్షం /రామగిరి** : గోదావరిఖని ఐఎఫ్టుయు కార్యాలయంలో ఈనెల 28న జరుగు ప్రగతిశీల మహిళా సంఘం పెద్దపెల్లి జిల్లా ఏడవ మహాసభ విజయ అంతం చేయాలని ప్రగతిశీల మహిళా సంఘం(పిఒడబ్ల్యు) జిల్లా నాయకురాలు ఎస్ రజిత పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా రామగిరి మండలంలోని సెంటనరి కాలనీలో బుధవారం మా సభల కరపత్రాన్ని ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ మహిళలపై లైంగిక వేధింపులు హత్యలు అత్యాచారాలు రోజురోజుకుపెరిగిపోతున్నాయని ప్రభుత్వాలు మహిళలపై జరుగుతున్న దాడులను హింసను అరికట్టడంలో పూర్తిగా విఫలం చెందాయన్నారు. నిందితులను కఠినంగా శిక్షించాలని ఫాస్ట్ ట్రాక్ కోర్టుల ద్వారా కేసులు పరిష్కారం వేగవంతం చేయాలని అన్నారు పోలీసులు అత్యాచార నిందితులను సరియైన శిక్షలు విధించకపోవడం ఇలాంటి సంఘటనలు మరింత పెరిగే అవకాశాలు ఉన్నాయన్నారు వీటన్నింటికివ్యతిరేకంగా బలమైన మహిళ ఉద్యమాలను మరింత రెట్టింపు చేయాల్సిన అవసరం ఉందన్నారు. పెద్దపెల్లి జిల్లా 7వ మసభ ఈనెల 28న గోదావరిఖనిలో నిర్వహించుకోబోతున్నామనివిజయవంతంచేయాలనిపిలుపునిచ్చారు. ఈ లక్ష్మి ,పీ రేణుక, అర్ రాధ, తిరుమల, పీ వసంత, రాజమ్మ, భాగ్య, సరోజ,పద్మ,శాంత,విజయ,సావిత్రిఉన్నారు.

## స్మితాసబర్వాల్‌ను డిస్మిస్ చేయాలి

**ప్రజాపక్షం/ఎల్లారెడ్డిపేట** : వికలాంగులను అవమానపరిచిన సీనియర్ ఐఏఎస్ స్మిత సబర్వాల్‌ను డిస్మిస్ చేయాలని ఎంఆర్‌పీఎస్ జిల్లా అద్యక్షులు ఖానపురం లక్ష్మ ణ్‌మాదిగ డిమాండ్ చేశారు.భుధవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు.రాజ్యాంగంలో అంబేద్కర్ రాసిన సమాన హక్కులను అన్నివర్గాలను గుర్తించిందని ఇంకా వారిని మర్యద పూర్వకంగా దివ్యాంగులుగా పరిగణించి మాట్లాడటం జరుగుతుందని పేర్కొన్నారు.రాజ్యాంగ బద్ధంగా ఆమె ఐఏఎస్ గా గుర్తింపు పొందారని గుర్తుచేశారు.ఆర్థిక,విద్యా,సామజిక రంగాలలో వారికి సామర్థ్యం ఉందని వికలాంగులను అవమానపరిచే విధంగా మాట్లాడటం,ఇలాంటి వ్యాఖ్యలను వెనక్కు తీసుకోని బహిరంగంగా విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి క్షమాపణ చెప్పాలని ఖానపురం లక్ష్మ ణ్‌మాదిగ డిమాండ్ చేశారు.లేదంటే వికలాంగుల తరపున మందకృష్ణ మాదిగ అద్వర్యంలో పెద్ద ఎత్తున ఆయన నాయకత్వంలో పోరాటాన్ని ఉధృతం చేస్తామని లక్ష్మ ణ్ మాదిగ హెచ్చరించారు.

## మిస్సింగ్ కేసులు త్వరితగతిన పరిష్కరించాలి

**ప్రజాపక్షం/పెద్దపల్లి ప్రతినిధి** : రామగుండం పోలీస్ కమిషనరేట్ పెద్దపల్లి జోన్ పరిధిలోని డీసీపీ, ఏసీపీ లు, సీఐ, పోలీస్ స్టేషన్ ఎస్.హెచ్.ఓ అధికారులతో కమీషనరెట్ లో యు ఐ కేసులు, గ్రేవ్ యుఐ లాంగ్ పెండింగ్‌లో కేసుల పరిష్కారం, ఎస్సీ ఎస్టీ యుఐ కేసులు, ఉమెన్ ఎగైనెస్ట్ కేసులు, ఫోక్సో కేసుల పరిష్కారం, ఎన్ డి పిఎస్ యాక్ట్ కేసుల, ఎన్ హెచ్ ఆర్ సి, ఎస్ హెచ్ ఆర్ సి మరియు మహిళా కమిషన్‌కు సంబంధించిన అప్పీల్ పిటిషన్ పెండింగ్ పై రామగుండము పోలీస్ కమీషనర్ ఎం.శ్రీనివాస్ ఐపిఎస్., (ఐజి) సమీక్షా నిర్వహించారు.ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ అండర్ ఇన్వెస్టిగేషన్లో ఉన్న కేసులను త్వరగా డిస్పోజల్ చేయాలన్నారు. పోక్సో, ఎస్సీ, ఎస్టీ గ్రేవ్ కేసుల్లో త్వరితగతిన ఇన్వెస్టిగేషన్ పూర్తి చేసి కోర్టులో ఛార్జ్ షీట్ దాఖలు చేయాలన్నారు. ప్రతి కేసులో క్వాలిటీ ఇన్వెస్టిగేషన్ ఉండడంతో పాటు పూర్తి పారదర్శకంగా కేసును ఇన్వెస్టిగేషన్ చేయాలన్నారు. ప్రతి సిడి ఫైల్ ను, అందులో ఉన్న డాక్యుమెంట్స్ ను పరిశీలించి కోర్టులో చార్జిషీట్ దాఖలు చేయాలని, పెండింగ్ ఉన్న సిసి నెంబర్లు తీసుకోవాలన్నారు. ప్రతి ఫైల్ లో ప్లాన్ ఆఫ్ యాక్షన్ ప్రకారం సిడి ఫైల్ పొందుపరచాలని, నేరచేదన కంటే, నేర నివారణ చాలా ముఖ్యమని తెలిపారు. శాంతిభద్రతల సంరక్షణలో అలసత్వానికి తావివ్వొద్దని, పోలీస్ స్టేషన్ లలో బాధితులు ఇచ్చే ఫిర్యాదుల ఆధారంగా ఎంక్వైరీ చేసి చట్ట పరిధిలో వెంటనే కేసులు నమోదు చేసి వెంటనే సమస్య పరిష్కరించి బాధితులకు న్యాయం చేయాలని, ప్రజలతో మర్యాద పూర్వకంగా వ్యవహరించాలని సీపీ అధికారులకు సూచించారు. ప్రతి నేరస్థునికి శిక్ష పడేలా కేసులను పక్కా ఆధారాలతో నమోదు చేయాలని సూచించారు. విచారణ వెంటనే పూర్తి చేసి కోర్ట్ లో ఛార్జ్ షీట్ దాఖాలు చేయాలనీ విచారణలో పారదర్శకత పాటించాలన్నారు. ఎస్సీ, ఎస్టీ, మహిళలకు సంబంధించిన కేసులను త్వరితగతికన పరిష్కరించాలి. నేరాల నియంత్రణకు విసబుల్ పోలీసింగ్, నిరంతర పెట్రోలింగ్ తో పాటు సాంకేతిక వ్యవస్థ కూడా ఉపయోగించుకోవాలి అన్నారు. డ్రంక్ అండ్ డ్రైవ్ తో పాటు డ్రగ్స్ డ్రైవ్స్ కూడా నిర్వహించాలి. పెట్రోలింగ్ వాహనాలతో సిబ్బంది నేరం జరిగిన వెంటనే స్పందించాలని సూచించారు. నేర చరిత్ర ఉన్న కేడిలు, బీసీలు, సస్పెక్ట్ షీట్లు ఇళ్లను తనిఖీ చేయాలని, పోలీస్ స్టేషన్ లలో ఫంక్షనల్ వర్టికల్ ప్రక్రియను సక్రమంగా నిర్వహించాలన్నారు. ప్రతి వారం కోర్టు డ్యూటీ అధికారులతో సమావేశం నిర్వహించాలన్నారు. ప్రతి పోలీసు స్టేషన్ పరిధిలో ముఖ్యమైన ప్రాంతాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలన్నారు. రోడ్డు ప్రమాదాల ఎక్కువగా జరిగే ప్రాంతాలను గుర్తించి వాటి నివారణకు చర్యలు తీసుకోవాలన్నారు. భూ, సివిల్ కేసుల్లో ఎస్ఓపి ప్రకారం పాందర్శకంగా విచారణ చేపట్టాలన్నారు.గంజాయి, డ్రగ్స్ నియంత్రణకు పోలీస్, ఇతర శాఖల అధికారుల సమన్వయంతో పనిచేయాలి. పోలీస్ స్టేషన్ల పరిధిలో గంజాయితో పాటు ఇతర మత్తు పదార్థాల విక్రయాలతో పాటు రవాణాకు పాల్పడుతున్న వారిపై నజరు పెట్టాలని, ముఖ్యంగా గంజాయితో పాటు నిషేధిత పొగాకు ఉత్పత్తులను అమ్మకాలకు పాల్పడే వారిపై కఠినంగా వ్యవహరించడంతో పాటు వారిపై పీడీ యాక్ట్ క్రింద నమోదు చేయాలని సూచించారు.పెద్దపల్లి డీసీపీ చేతన ఐపిఎస్., అడిషనల్ డీసీపీ అడ్మిన్ సి. రాజు, తదితరులున్నారు.

## మొక్కులు చెల్లించుకున్న చల్మెడ లక్ష్మీనరసింహారావు

**ప్రజా పక్షం / వేములవాడ** : తెలంగాణ రాష్ట్ర మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, సిరిసిల్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల తారక రామారావు జన్మదినం సందర్భంగా నియోజక వర్గ ఇన్చార్జి చల్మెడ లక్ష్మీనరసింహా రావు ఆధ్వర్యంలో వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి ఆలయం లో ప్రత్యేక పూజలు చేసి, కోడెమొక్కు చెల్లించి, కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి, న్యాలకొండ రాఘవ రెడ్డి, పార్టీ రూరల్ మండల అధ్యక్షులు గోస్కుల రవి, సెస్ డైరెక్టర్ హరిచరణ్ రావు, పాక్స్ చైర్మన్ రాం మోహన్ రావు, పొలాస నరేందర్, కౌన్సిలర్లు, మాజీ జెడ్పీటీసీలు, మాజీ ఎంపీపీలు, మండల అధ్యక్షులు, సీనియర్ నాయకులు, ప్రజా ప్రతినిధులు, బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు, సోషల్ మీడియా వారియర్స్, బీఆర్ఎస్ అభిమానులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## దోమల నివారణకు శ్రద్ధ

**ప్రజాపక్షం/ఎల్లారెడ్డిపేట** : ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంతో సహా కిష్టంపల్లి,బంజేరుతండా .వడ్డెర కాలనీ,కేసీఆర్ నగర్, పాత బస్టాండ్, బీసీ కాలనీ పద్నాలుగు వార్డుల్లో మాలిథిన్ ద్రవణంతో డ్రైనేజిలు, పచ్చిగడ్డి వద్ద పిచికారి చేశారు.

## పేదలకు చీరలు, రగ్గుల పంపిణీ

**ప్రజాపక్షం/ వేములవాడ** : మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్ నిర్వహిస్తున్న నిత్య అన్నదాన కార్యక్రమం దాతల సహకారంతో ట్రస్ట్ ఆధ్వర్యంలో 1185 రోజులుగా నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమంలో భాగంగా బుధవారం రోజున లక్ష్మి గణపతి కాంప్లెక్స్ ముందు రాజన్న, భీమేశ్వర ఆలయం వద్ద పేదలకు, అన్నార్తులకు, భక్తులకు అన్నదాన కార్యక్రమంతో పాటు పేదలకు చీరలు, రగ్గుల పంపిణీ నిర్వహించారు. అన్నదాతలుగా కుమారుని పుట్టినరోజు సందర్భంగా చొప్పదండి వాస్తవ్యులు నందగిరి ఫణిశర్మ సౌమ్య దంపతులు, పుట్టినరోజు సందర్భంగా ముప్పిడి సుధీర్ కుమార్, భాగ్యశ్రీ దంపతులు, జువ్వాడి స్నేహలత,వెంకటేశ్వరరావు దంపతులు, ప్రతాప స్వప్న, సంపత్ దంపతులు, నగుబోతు రవీందర్,జ్యోతి దంపతులు, గణాచారి మఠం శైలజ,సాంబశివు దంపతులు, దేవరాజు ఉమ,బాలచందర్ రాజు దంపతులు, రామడుగు శ్రీలత, కుమారులు కోడళ్లు రామడుగు ప్రజ్ఞ శరత్ చంద్ర దంపతులు, రామడుగు శిరీష సాయిచంద్ర దంపతులు, రామడుగు శర్వాణి రవిచంద్ర దంపతులు ఉన్నారని, అన్నదానానికి శాశ్వత సభ్యత్వం పొందే వారు ట్రస్టు సభ్యులను సంప్రదించాలని ట్రస్టు నిర్వాహకులు మహేష్ కోరారు. అన్నదాన కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు మధు మహేష్, గొంగళ్ళ రవికుమార్,చల్లా సత్తయ్య, పొలాస రాజేందర్, నక్క వేణు, సగ్గు రాహుల్ తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం

**ప్రజాపక్షం/వేములవాడ:** వేములవాడ మండలం అచ్చన్న పల్లి గ్రామానికి చెందిన మాదాసు దేవయ్య మంజుల దంపతుల కుమారుడు విజయ్ మస్కట్‌లో చనిపోయాడు. వారి తల్లిదండ్రుల ఆర్థిక పరిస్థితి సరిగా లేనందున బుధవారం ఇంటికి వెళ్లి ఓదార్చి కొంత ఆర్థిక సహాయం అందించారు.అచ్చన్నపల్లి మాజిసర్పంచ్ దేవరాజు, బీఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు మధు, బిఆర్ఎస్ మండలఅధ్యక్షులు గోస్కుల రవి, యూత్ విభాగం అధ్యక్షుడు వంగ ప్రవీణ్, యూత్ విభాగం నాయకులుపసులఅంజి ,వంగ పరశురాములున్నారు.

## 27 న కౌన్సిలింగ్



**ప్రజాపక్షం /రామగిరి** : 2024/25 సంవత్సరానికి మంథనిజేఎన్టీయూహెచ్ ఇంజనీరింగ్ కళాశాలలో కేటాయించిన 36 సూపర్ న్యూమరరీ బీటెక్ సీట్ల అడ్మిషన్ల ప్రక్రియలో భాగంగా 2024/25 సంవత్సరానికి గాను నిర్వహించిన ఏమ్సెట్ పరీక్షలో ఉత్తీర్ణత సాధించిన సింగరేణి అధికారుల, ఉద్యోగుల పిల్లల కోసం ఈ నెల 27న, శనివారం ఉదయం 11:00 గంటలకు కళాశాల ప్రాంగణంలో కౌన్సెలింగ్ నిర్వహించబడునని రామగుండం3 ఏరియా ఇంఛార్జి జనరల్ మేనేజర్ ఎన్.రాధాకృష్ణ ఒక ప్రకటనలో తెలియజేశారు. మొత్తం 36 సూపర్ న్యూమరరీ సీట్లకుగాను మెరిట్ ప్రాతిపదికన 18 సీట్లు సింగరేణి అధికారుల పిల్లలకు, 18 సీట్లు ఎన్.సి.డబ్ల్యూ.ఎ. ఉద్యోగుల పిల్లలకు కేటాయించబడునని అన్నారు. కావున అర్హతగల సింగరేణి ఉద్యోగుల పిల్లలు సంబంధిత ధృవీకరణ పత్రాలతో నిర్దేశించిన సమయానికి కౌన్సిలింగ్ కి హాజరు కావాలని వారు కోరారు.

## మహిళలకు పరీక్షల నిర్వహణ

**ప్రజాపక్షం/రామగిరి** : 2023/24 ఆర్థిక సంవత్సరంలో రామగుండం3, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియాలలోని సింగరేణి సేవా సమితి ఆధ్వర్యంలో సెంటినరీ కాలనీ, జూలపల్లి, రత్నాపూర్, కల్వచర్ల, లద్నాపూర్ గ్రామాలలో నిర్వహించినటువంటి టైలరింగ్, మగ్గం వర్క్స్, ఫ్యాషన్ డిజైనింగ్, బ్యూటీషియన్, జూట్ బ్యాగ్స్ తయారీ కోర్సులలో శిక్షణ పొందిన మహిళలకు ఖాదీ గ్రామోద్యోగ్ మహా విద్యాలయం, హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో ఈనెల 27న, శనివారం మధ్యాహ్నం 01:00 గంటకు స్థానిక కమ్యూనిటీ హాలు నందు పరీక్షలు నిర్వహించబడునని, కావున శిక్షణ పొందిన మహిళలు తప్పకుండా ఈ పరీక్షలకు హాజరు కావాలని రామగుండం3 ఏరియా పర్సనల్ మేనేజర్ ముప్పిడి రవీందర్ రెడ్డి ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ పరీక్షలలో ఉత్తీర్ణులైన వారికి మాత్రమే శిక్షణా ధృవీకరణ పత్రాలు అందజేయబడునని అన్నారు.

## ఐఐటీలో సీటు సాధించిన విద్యార్థినికి ప్రభుత్వం అండ

**ప్రజాపక్షం / రాజన్న సిరిసిల్ల ప్రతినిధి** : ఐఐటీ పాట్నాలో సీటు సాధించిన పేద విద్యార్థినికి రాష్ట్ర ప్రభుత్వం అండగా నిలిచింది. తన చదువు పూర్తి అయ్యే దాకా ఆర్థిక సహాయం అందించాలని సీఎంఓ ఆదేశాలు జారీ చేసింది. ఉన్నత విద్యాభ్యాసానికి అడ్డంకులు తొలగిపోయాయి. రాజన్న సిరిసిల్ల వీర్నపల్లి మండలం గోనే నాయక్ తండాకు చెందిన బదావత్ రాములు సరోజ దంపతులకు ముగ్గురు కూతుర్లు. ఇద్దరు డిగ్రీ పూర్తి చేసి, వ్యవసాయ పనుల్లో సహాయ పడుతున్నారు. మూడో కూతురు మధులత జేఈఈ మెయిన్ లో ప్రతిభ చూపి ఎస్టీ కేటగిరిలో 824వ ర్యాంక్ సాధించారు. పాట్నా ఐఐటీ లో సీట్ వచ్చింది. అయితే రూ. 3 లక్షల ఫీజు చెల్లించలేని స్థితిలో ఉంది. ఆమె ఆర్థిక ఇబ్బందులను మీడియా, వివిధ మాధ్యమాల ద్వారా రాష్ట్ర ప్రభుత్వం సీఎంఓ దృష్టికి వెళ్లింది. వెంటనే స్పందించిన సీఎం రేవంత్ రెడ్డి ఆ విద్యార్థినిని హైదరాబాద్ పిలిపించారు. ఆమెకు చదువు పూర్తి చేసేందుకు కావాల్సిన ఆర్థిక సహాయాన్ని అందించాలని ఆదేశించారు. గిరిజన సంక్షేమ శాఖ నుంచి నిధులు అందించనున్నారు. ఆ విద్యార్థినిని సీఎం రేవంత్ రెడ్డి అభినందించారు. ఆమె చదువులో రాణించి ఉన్నత స్థానాలకు ఎదగాలని ఆకాంక్షించారు. సీఎం రేవంత్ రెడ్డి, ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ఉన్నారు.

## సెల్‌ఫోన్లను రికవరీ చేసిన రైల్వే పోలీసులు

**ప్రజాపక్షం/నిజామాబాద్ ప్రతినిధి :** రైల్వేస్టేషన్ పరిధిలో ట్రేన్‌లో, ప్లాట్‌ఫాంపై ప్రయాణీకుల సెల్‌ఫోన్లు పోగొట్టుకున్న వారి నుంచి ఫిర్యాదులు స్వీకరించి పది రోజుల నుంచి వాటిని శోధించి ఛేధించి రికవరీ చేశామని రైల్వే ఎస్సై సాయిరెడ్డి తెలిపారు. మొత్తం 11 సెల్‌ఫోన్లు రికవరీ చేశామని, ఈ సెల్‌ఫోన్ రికవరీ చేయడంలో ముఖ్యంగా సీఈఐఆర్ పోర్టల్ చాలా ఉపయోగపడిందని ఈ దరఖాస్తులో అప్‌లోడ్ చేసి దాని ద్వారా ట్రేజ్ చేసి ఎవరి దగ్గరైతే ఫోన్లున్నాయో వారి వద్ద నుంచి రికవరీ చేశామని త్వరలోనే సెల్‌ఫోన్లను పోగొట్టుకున్న వారికి అందజేస్తామన్నారు.

## రైలు నుండి పడి ఒకరి మృతి

**ప్రజాపక్షం/నిజామాబాద్ ప్రతినిధి :** సిర్నాపల్లి రైల్వేస్టేషన్ మెయిన్స్ యార్డు దగ్గర గుర్తు తెలియని కదులుతున్న రైలు నుండి బుధవారం ఉదయం ప్రమాదవశాత్తు జారి పడి గుర్తు తెలియని మగ వ్యక్తి (30) మరణించాడని రైల్వే ఎస్సై సాయిరెడ్డి తెలిపారు. శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం జిల్లా ప్రభుత్వ ఆస్పత్రికి తరలించినట్లు తెలిపారు. మృతుని వివరాలు తెలిస్తే రైల్వే హెడ్ కానిస్టేబుల్ హన్మాండ్లు 94409 99341కు సంప్రదించాలన్నారు.

## వనమహోత్సవం

**ప్రజాపక్షం/కోటగిరి :** మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర గీతా పనివాళ్ల సంఘం ఆధ్వర్యంలో లింగాపూర్ గ్రామ చెరువు కట్టపై వనమహోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశిస్తూ రాష్ట్ర గీతా పనివాళ్ల సంఘం రాష్ట్ర కార్యదర్శి విఠల్‌గౌడ్ మాట్లాడారు. మండలంలోని లింగాపూర్‌లో చెరువు కట్టపై ఈత చెట్ల మొక్కకను నాటామని టిఎఫ్‌టి గీతా కార్మికులు చెరువు కట్టలపై ఈత, తాటి ఖర్జూర చెట్లను సుమారు 500 ఈత మొక్కలను నాటామన్నారు. కార్యక్రమంలో గౌడ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## ప్రమాదరహిత వారోత్సవాలు

**ప్రజాపక్షం/ నిజామాబాద్ అర్బన్ :** టిఎస్ ఆర్టీసీ ప్రధాన కార్యాలయం ఆదేశాల మేరకు బుధవారం నుంచి ఈనెల 30 వరకు ప్రమాద రహిత వారోత్సవాలు నిర్వహించనున్నామని అందులో భాగంగా బుధవారం రీజినల్ మేనేజర్ కె.జానిరెడ్డి ఆధ్వర్యంలో 1 డిపోలో ప్రమాద రహిత వారోత్సవాలు నిర్వహించామని 1 డిపో మేనేజర్ బిఎస్ ఆనంద్ తెలిపారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డిప్యూటీ రవాణా అధికారిణి జి.దుర్గాప్రమీల విచ్చేసి ఉత్తమ ఉద్యోగులకు ప్రశంసపత్రాలను అందజేశారని దసరా 2023 పండగ సందర్భంగా ఆర్టీసీ బస్సులో ప్రయాణించి లక్కీడ్రా విజేతలైన 5 మంది మహిళలు, 5 పురుషులకు 9900 ల డీడీలను అందజేశామన్నారు.జిల్లా రవాణాధికారి ఉమామహేశ్వర్‌రావు, రాహుల్, డిపో మేనేజర్ సాయన్న, సూపర్‌వైజర్లు, ఆర్టీసీ ఉద్యోగులు పాల్గొన్నారు.

## యువకులు దీక్ష

**ప్రజాపక్షం/దిల్వార్పూర్ :** మండల కేంద్రంలో నిర్మిస్తున్న ఇథనాల్ ఫ్యాక్టరీకి వ్యతిరేకంగా బుధవారం నుండి ఫ్యాక్టరీ నిర్మాణ వ్యతిరేక పోరాట సమితి ఆధ్వర్యంలో దిలావర్పూర్ బస్టాండ్ సమీపంలో రిలే నిరాహార దీక్షలు చేపట్టారు.వారు మాట్లాడుతూ.ఫ్యాక్టరీ నిర్మాణం ఆపే వరకు పోరాడుతామని,ఫాక్టరీని ఇక్కడి నుండి తరలించాలని డిమాండ్ చేశారు.

# ఇందూరు జిల్లాకు మినీ స్టేడియం కేటాయించండి

**ప్రజాపక్షం/ నిజామాబాద్ అర్బన్ :** జాతీయ,అ ంతర్జాతీయ స్థాయి క్రీడాకారులను అందిస్తున్న ఇందూరుకు మినీ స్టేడియంను కేటాయించాలని అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ అన్నారు. బుధవారం తెలంగాణ శాసనసభ మీడియా పాయింట్ వద్ద మాట్లాడుతూ ఒకవైపు కేంద్ర ప్రభుత్వం ఖేలో ఇండియాను ప్రతష్టాత్మకంగా తీసుకుని యువతను క్రీడారంగం వైపు ప్రోత్సహిస్తూ ఫిట్ ఇండియాను సాధించాలనేలక్ష్యంతో ముందుకు పోతున్న క్రమంలో తెలంగాణ రాష్ట్రవ వెనుకబడి ఉందన్నారు. తెలంగాణ రాష్ట్ర క్రీడా రంగంతో పాటు వివిధ జల్లాల పరిస్థితి అగమ్యగోచరంగా ఉందన్నారు. గత ప్రభుత్వ హయాంలో క్రీడా రంగాభివృద్ధి పూర్తిగా నిర్లక్ష్యానికి గురైందని, కాంగ్రెస్ ప్రభుత్వం సైతం రాష్ట్రంలో క్రీడలను పట్టించుకోవట్లేదన్నారు. తెలంగాణలో కేవలం ఐదుగురు మాత్రమే రెగ్యులర్ కోచ్‌లు పని చేస్తున్నారని, సుమారు వంద మంది కాంట్రాక్ట్ లేదా అవుట్‌సోర్సింగ్ పద్ధతిపై పని చేస్తున్నారన్నారు. ఇందూరు జిల్లాలో జాతీయ, అంతర్జాతీయ అవార్డులతో పాటు అర్జున అవార్డులు, బంగారు పతకాలు అందుకున్న నికత్ జరీన్, హుసామొద్దీన్ మహ్మద్, యెండల సౌందర్య, కె.ఆనంద్‌వంటి అనేక మంది క్రీడాకారులను అందించినటువంటి ఇందూరు జిలా లక్రీడలకు నిరాధరణకు గురైందన్నారు. నగరంలోని 6 ఎకరాల పైచిలుకు విస్తీర్ణంలో ఉన్న పాత కలెక్టరేట్ స్థలం దాని పక్కనే అనుకొని ఉన్న గ్రౌండ్‌ను మినీ స్టేడియంగా నిర్మించాలని డిమాండ్ చేశారు.పాత ఇరిగేషన్ భవనం 2 ఎకరాల స్థలంలో ఇండోర్ స్టేడియం నిర్మించాలని, 30 సంవత్సరాల క్రితం 15 ఎకరాలలో ఏర్పాటు చేసిన రాజారాం స్టేడియంలో ఇప్పటివరకు సౌకర్యాలు లేక నిరాధరణకు గురైందన్నారు.

## కేజీబీవీల్లో కనీస వేతనాలు అమలు చేయాలి

**ప్రజాపక్షం/ నిజామాబాద్ అర్బన్ :** కేజీబీవీ, మోడల్ స్కూల్ హాస్టల్స్ నాన్ టీచింగ్, వర్కర్ల కనీస వేతనాలను పెంచాని ఐఎఫ్‌టియు జిల్లా ప్రధా కార్యదర్శి సుధాకర్ అన్నారు. బుధవారం కేజీబీవీల, మోడల్ స్కూల్ హాస్టల్ నాన్ టీచింగ్ ఉద్యోగుల వేతనాల పెంపు ఇతర డిమాండ్ల పరిష్కారం కోసం ప్రగతిశీల కేజీబీవీ నాన్ టీచింగ్, వర్కర్లకు వెంటనే కనీస వేతనాలు అమలు చేయాలన్నారు. ఖాళీ పోస్టులను భర్తీ చేయాలని, ముఖ్యంగా కాలేజీలుగా అప్‌గ్రేడ్ అయిన కేజీబీవీల్లో విద్యార్థుల సంఖ్యకనుగుణంగా సిబ్బందిని నియమించాలన్నారు. రిటైర్మెంట్ వయస్సును 65 ఏళ్లకు పెంచాలని రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇవ్వాలన్నారు. ఉద్యోగ, ఆరోగ్య భద్రత, పిఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలన్నారు. వంటపాత్రలు ఇతర సామాగ్రిని సరిపడా కొత్తవి అందించాలన్నారు. డ్యూటీ చార్ట్ అమలు చేసి పనిభారం తగ్గించాలన్నారు. కంప్యూటర్ ఓకేషనల్ ఇన్‌స్రక్చర్లకు ఫుల్‌టైం వేతనాలు ఇవ్వాలన్నారు. ఎఎన్‌ఎంలకు నైట్ డ్యూటీలు తగ్గించాలన్నారు. నాన్ టీచింగ్ సిబ్బందికి బదిలీలు చేపట్టాలన్నారు. గత ప్రస్తుత ముఖ్యమంత్రులు ఇచ్చిన హామీ మేరకు నాన్‌టీచింగ్, వర్కర్లను రెగ్యులరైజ్ చేసే ప్రక్రయను ప్రారంభించాలన్నారు. నెల రోజుల్లో సమస్యలు పరిష్కరించకపోతే ఛలో హైదరాబాద్ నిర్వహిస్తామన్నారు. కార్యక్రమంలో కేజీబీవీ మోడల్ స్కూల్ నాన్ టీచింగ్ సిబ్బంది ఈశ్వరి, హేమలత, సుమలత, స్వరూప, మోతి, ఉమా, సుచేంద్ర, స్వర్ణలత, విజయ లక్ష్మి, అనురాధ, జ్యోతి, మహేశ్వరి, గీత, సంధ్య, పద్మ, సువర్ణ, రజియా, సాయమ్మ గోదావరి లక్ష్మి పాల్గొన్నారు.

## రాజకీయ దురంధరుడు వొడితల రాజేశ్వరరావు

**ప్రజాపక్షం / హుజురాబాద్ :** రాజకీయ దురంధరుడు, స్నేహశీలి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు వొడితల రాజేశ్వరరావు ఆశలను కొనసాగించడమే తన లక్ష్యమని,వారసత్వంగా వచ్చిన ప్రజల ప్రేమాభిమానలు పొంది వారికి సేవ చేస్తాననీ హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి ప్రణవ్ అన్నారు. మాజీ రాజ్యసభ సభ్యుడు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు వొడితల రాజేశ్వరరావు 13వ వర్ధంతి వేడుకలు హుజురాబాద్ పట్టణంలో వోడితల ప్రణవ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కరీంనగర్ ఎంపీ అభ్యర్థి వెలిచాల రాజేందర్ రావు, మానకొండూర్ మాజీ శాసన సభ్యుడు ఆరెపల్లి మోహన్ తో పాటు హుజురాబాద్ నియోజకవర్గం లోని అన్ని మండలాల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడుతూ ఆపదలో ఉన్న వారు ఇది అడిగిన వారికి లేదనకుండా సహాయం చేయడమే కాకుండా,పేద కుటుంబంలో జన్మించిన వారు విద్యకు దూరం కావొద్దని ఆలోచించిన వ్యక్తి రాజేశ్వర్ రావు అని, ఆనాటి ప్రధాన మంత్రి పి.వీ.నరసింహారావుకు చేదోడు వాదోడుగా ఉండి ఆపద సమయంలో దేశ రాజకీయాల్లో తన వంతు సహాయం చేశారని ఆయన సేవలు గుర్తు చేసుకున్నారు. తాత వారసుడిగా ఆయన ఆశయాలను కొనసాగిస్తూ ప్రజలకు సేవ చేస్తానని చెప్పారు. వర్ధంతి సందర్భంగా ప్రభుత్వ బాలిక పాఠశాలకు ఉచితంగా వాటర్ ప్యూరిఫైర్ అందించారు. తన స్వగ్రామమైన సింగపూర్ కు చెందిన నిరుపేద అమ్మాయి వేల్పుకొండ సంజీవని గత సంవత్సరం ఎంబిబిఎస్ లో మంచి ఉత్తీర్ణత సాధించగా సిద్ధిపేట గవర్నమెంట్ కాలేజీలో సీటు వచ్చింది. తాత పేరు మీద విద్యకు అవసరం అయ్యే అన్ని ఖర్చులను ప్రణవ్ భరిస్తున్నారు. అంతేకాకుండా ప్రభుత్వ దవాఖానలోని రోగులకు ఉచితంగా పండ్లు పంపిణీ చేశారు. విద్య, వైద్యం, పేదలకు సేవ చేయడంలో మరింత ముందు ఉంటానని అన్నారు. ఈ కార్యక్రమంలో వోడితల రాజేశ్వర రావు అభిమానులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలుపాల్గొన్నారు.

## డెయిరీకి వచ్చి వీక్షించండి.. తప్పులుంటే శిక్షించండి

### నాగార్జున డెయిరీ అసిస్టెంట్ జనరల్ మేనేజర్ ఆకునూరి సుధాకర్

**ప్రజాపక్షం / హుజురాబాద్ :** కరీంనగర్ జిల్లా హుజురాబాద్ లోని పరకాల క్రాస్ రోడ్ లో గల నాగార్జున డెయిరీపై కొంతమంది కావాలని కక్ష సాధింపు చర్యల్లో భాగంగా నిందలు వేస్తున్నారని ఎవరైనా సరే డెయిరీ వచ్చి పాల ఉత్పత్తులను పరీక్షించి తప్పులుంటే శిక్షించాలంటూ నాగార్జున డెయిరీ అసిస్టెంట్ జనరల్ మేనేజర్ ఆకునూరి సుధాకర్ అన్నారు. బుధవారం హుజరాబాద్ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. నాగార్జునడెయిరీ ఏర్పాటు చేసి మేనేజింగ్ డైరెక్టర్ పుల్లూరు ప్రభాకర్ రావు ఎంతోమంది యువకులతో పాటు దళితులకు ఉద్యోగ అవకాశాలు కల్పించి ఆదుకున్నారన్నారు. తమ ప్రజలకు అందించే పాలను ప్రతినెల శాంపిల్స్ ల్యాబ్ కు పంపించి వారి ఆదేశాల ప్రకారమే స్వచ్ఛమైన పాలన అందిస్తున్నామన్నారు. ప్రజలకు అందించే పాల ఉత్పత్తుల్లో ఎక్కడ రాజీ పడలేదని అన్నారు. తమ డెయిరీలో పనిచేసే వారికి అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తూ ముందుకు వెళ్తున్నామన్నారు. తమకు పాలు పోసి రైతు కుటుంబంలో ఆడకూతురు వివాహం జరిగితే వారికి 5000 రూపాయల ఆర్థిక సాయం, పాడి పశువు మరణిస్తే 40 వేల రూపాయలు, వాళ్ళ అమ్మకపుదారులు మరణిస్తే లక్ష రూపాయల ఆర్థిక సాయం తోపాటు డైరీలో పని చేసే ఉద్యోగులకు పిఎఫ్, ఎస్ఐ ఎల్ఐసి లాంటి సదుపాయాలు కూడా కల్పిస్తున్నామన్నారు. గతంలో తిప్పారపు సంపత్. ప్రజా ఆరోగ్య సమితి పేరిట పలు అంశాలతో కూడిన లెటర్ ప్యాడ్ ను అందించి 10 రోజుల్లో సమాధానం ఇవ్వాలని లేని పక్షంలో డెయిరీ మూసివేయాలని హెచ్చరించారని అన్నారు. అప్పుడు తాను స్వచ్ఛంద సంస్థ నడుపుతున్నానని దాని ఖర్చుల నిమిత్తం రెండు లక్షల ఇవ్వాలని కూడా డిమాండ్ చేశారని అన్నారు. దానిపై పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేస్తే అతన్ని పై కేసు నమోదు చేసి జైల్లో వేశారని అదే కక్ష సాధింపులో భాగంగా తమ డైరీ పై ఇలాంటి తప్పుడు ప్రచారాలతో పాటు నిరాధారణ ఆరోపణలు చేస్తున్నారని అన్నారు. నాగార్జున డైరీ తో సుమారు రెండు లక్షల మంది పాలను తాగుతున్నారని అలాంటి పాలపై తాము పూర్తి జాగ్రత్తతో పనిచేస్తామన్నారు. ఆదాయం కంటే ప్రజల ఆరోగ్యమే ముఖ్యమని అన్నారు. పాల నాణ్యతను తెలుసుకోవడానికి ఎప్పటికప్పుడు కొత్త మిషన్లను ఏర్పాటు చేస్తూ ప్రజలకు స్వచ్ఛమైన పాలను అందిస్తున్నామని అన్నారు. నాగార్జున డైరీ పాలపై ఎవరికైనా అపోహాలు ఉంటే తమను ఏ సమయంలోనైనా సంప్రదించవచ్చని పూర్తి వివరాలుఇస్తామని వివరించారు.

## రాజేశ్వర్ కుటుంబానికి పరామర్శ

**ప్రజాపక్షం /వేములవాడ :** వేములవాడ అర్బన్ మండలం రుద్రవరం గ్రామానికి చెందిన ఇమ్మడోజు రాజేశ్వర్(28) ఇటీవల మరణించగా, ఆ కుటుంబ సభ్యులను బుధవారం పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలిపిన బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ అల్వాల పరుశురాం, సింగిల్ విండో డైరెక్టర్లు కట్ట ఎల్లయ్య, గుండెల్లి శ్రీనివాస్, అనుముల భరత్, జింక శ్రీధర్, కట్ట ప్రవీణ్ గౌడ్, కూస రాజు రెడ్డి లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

## నందిపేట్‌లో పూర్తి కావచ్చిన నాట్లు



**ప్రజాపక్షం / నందిపేట్:** నందిపేట్ మండలంలో గత ఐదు రోజులుగా కురుస్తున్న వర్సాల వల్ల ఖరీఫ్ వరి నాట్లు పూర్తి కావస్తున్నాయి. మండల సాగు విస్తీర్ణం 25 వేల ఎకరాలు ఉంది. ఇందులో ఈపాటికి 22 వేల ఎకరాల్లో వరి నాట్లు వేశారు. మరో రెండు మూడు వేల ఎకరాలలో నాట్లు వేయాలి. తొందరలో పూర్తిస్థాయి వరినాట్లు పడనున్నాయి. చాలామంది రైతులు ప్రభుత్వం ప్రకటించిన సన్నరకాల వడ్లు పండిస్తే బోనస్‌గా క్వింటాలు ధాన్యానికి రూ. 500 మద్దతు ధరతో కలిపి చెల్లిస్తామని చెప్పడంతో పలువురు మొక్కజొన్న, సోయాబిన్ పంటలు వేసే రైతులు వరిసాగువైపు మొగ్గుచూపారు. దీంతో వరి సాగు విస్తీర్ణం పెరిగింది. సకాలంలో వర్సాలు పడక రైతులు బాధ పడ్డ చివరికి అల్ప పీడనం ఏర్పడడం భారీ వర్షాలు పడి నాట్లు పూర్తి కావచ్చాయి. చెరువులు, కుంటలు, శ్రీరాంసాగర్ నిండటంతో రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఎడతెరిపి లేకుండా పడుతున్న వర్షాల వల్ల నాటిన మళ్ళలో మురుగు నీరు నిలిచి ఉంటుందని రైతులు సస్య రక్షణ చర్యలు చేపట్టాలని మండల వ్యవసాయాధికారిని జ్యోత్స్న భవాని తెలిపారు. వరినాట్లు ఈ వారంలో పూర్తవుతాయని చెప్పారు. ఏదేమైనా రైతులు అనుకున్న లక్ష్యం నెరవేరనుంది.

## బీమాకు దరఖాస్తు చేసుకోండి

**ప్రజాపక్షం / నందిపేట్:** నందిపేట్ మండలంలోని అన్ని గ్రామాలలో ఇంకా రైతుబీమా చేయించుకోని రైతులు ఈనెల 30లోగా చేయించుకోవాలని మండల వ్యవసాయాధికారిణి జ్యోత్స్న భవాని కోరారు. మండలంలో సుమారు వేయిమంది రైతులు బీమా చేయించుకోని వారు ఉన్నారని ఆమె చెప్పారు. వీరందరు ఆధార్‌కార్డు, పట్టా పాస్ బుక్, బ్యాంకు ఖాతా, రేషన్ కార్డు నామిని ఆధార్ కార్డు జిరాక్సులు తీసుకొని గ్రామ వ్యవసాయ విస్తరణ అధికారులను 30లోగా కలవాలని కోరారు. గతంలో బీమా చేయించుకున్న వారు ఏమైనా మార్పులు, చేర్పులు ఉన్నవారిని సంప్రదించాలని ఆమె కోరారు.

## ఇసుక వేలం

**ప్రజాపక్షం/ కోటగిరి:** పోతంగల్ మండల కేంద్రంలో ఎలాంటి పత్రాలు లేకుండా ఇసుక డంపు చేసే సీజ్ చేస్తామని తహసీల్దార్ తెలిపారు. ఈ సందర్భంగా ఇసుక డంప్‌కు వేలం వేసినట్లు సుమారు 12 ట్రాక్టర్ల వరకు ఉన్న ఇసుకను వేలంలో మండల కేంద్రానికి చెందిన బూరుబోయిన గంగాధర్ రూ.26 వేలకు ఇసుక డంపును దక్కించుకున్నట్లు తహసీల్దర్ తెలిపారు. అక్రమ ఇసుక డంపులు చేయటంతో అక్రమంగా ఇసుక తరలించటం నేరమని ప్రభుత్వం రూ.600 డీడీ కడితే ఒక ట్రాక్టర్ ఇసుక తరలించేందుకు అనుమతులు ఇస్తుందని ఇసుక అవసరమున్న వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని డీడీలు కట్టి ఇసుక తరలించాని సూచించారు. అక్రమ ఇసుక రవాణాకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ వేలంలో ఆర్ఐ సాయిలు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## రైతుబీమాను సద్వినియోగం చేసుకోవాలి

ప్రజాపక్షం/గంగాధర: నూతనంగా వ్యవసాయ పట్టాదారు పాసు పుస్తకాలు పొందిన రైతులు ఆగస్టు 5 లోగా సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారి దగ్గర రైతుబీమా పథకం కోసం ధరఖాస్తు చేసుకోవాలని గంగాధర మండల వ్యవసాయాధికారి బంద రాజు సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జూన్ 2024 లోపు పట్టాదారు పాసుపుస్తకాలు పొంది 18 నుంచి 59 ఏళ్ల వయస్సు ఉన్న రైతులు రైతు బీమా పథకం కోసం ధరఖాస్తు చేసుకోవాలని పేర్కొన్నారు. గతంలో రైతు బీమా పథకం కింద ధరఖాస్తు చేసుకున్న రైతులు తిరిగి ధరఖాస్తు చేయవలసిన అవసరం లేదన్నారు. రైతు బీమా కోసం ధరఖాస్తు చేసుకునే రైతులు తమ ఆధార్ కార్డు, నామినీ ఆధార్ కార్డు, పట్టాదారు పాసుపుస్తకాల జిరాక్స్‌లతో పాటు సెల్ ఫోన్ నెంబర్‌ను సమర్పించాలన్నారు. గతంలో ధరఖాస్తు చేసుకున్న రైతులు తప్పులుంటే ఈ నెల 30 లోపు ధరఖాస్తు చేసుకోవాలని కోరారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కల్పించిన ఈ అవకాశాన్ని మండల రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## నూతన మార్కెట్ కమిటీ బాధ్యతల స్వీకరణ

ప్రజాపక్షం/చొప్పదండి: జువ్వాడి చొక్కారావు వ్యవసాయ మార్కెట్ పాలకవర్గ సభ్యుల బాధ్యతల స్వీకరణ కార్యక్రమం మార్కెటింగ్ అధికారుల ఆధ్వర్యంలో బుధవారం చొప్పదండి మార్కెట్ కార్యాలయంలో జరిగింది. చైర్మన్‌గా కొత్తూరి మహేష్, వైస్ చైర్మన్‌గా మునిగాల రాజేందర్, సభ్యులుగా చుప్ప శ్రీనివాస్, జక్కుల అనిల్ కుమార్, పెరుమాండ్ల రవీందర్, ఈర్ల స్వామి, గోస్కుల కొమురెల్లి, ఎల్లాల ఆదిరెడ్డి, కొత్తపల్లి నవీన్, పత్తిపాక నరేష్, జాతరగొండ ఓదయ్య, చిలుక సంజీవ్‌లతో పాటు అడ్తిదారుల కోటాలో నుంచి యాంసాని సాంబమూర్తి, పట్వారీ కిషన్ బాధ్యతలు స్వీకరించారు. మున్సిపల్ చైర్పన్ గుర్రం నీరజ, చొప్పదండి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షుడు వెల్మ మల్లారెడ్డి కమిటీ సభ్యులుగా హాజరయ్యారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు ముద్దం తిరుపతి, జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు పురం రాజేశం, కౌన్సిలర్లు కొట్టె అశోక్, పెరుమాండ్ల గంగయ్య, మాజీ ఎంపిపి వల్లాల కృష్ణహరి, నాయకులు ముద్దసాని రంగన్న, మునిగాల సుధాకర్, మునిగాల చందు, గుర్రం రమేష్ గౌడ్, మావురపు రాములు, గుర్రం రాజేందర్ రెడ్డి, పెద్ది రాజేందర్, కనుమల్ల రాజశేఖర్, మణిశంకర్ రెడ్డి, గుండేటి విజయ్, తాండ్ర వేణుగోపాల్, విద్యాసాగర్, బత్తిని తిరుపతి, వద్లూరి శ్యామ్, బండారి ఆంజనేయులు, జక్కుల జనార్దన్, ఇరుకుల్ల సంతోష్ తదితరులున్నారు.

## అగర్‌బత్తీల తయారీపై శిక్షణ ప్రారంభం

ప్రజాపక్షం/గంగాధర: జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థ తిమ్మాపూర్ ఆధ్వర్యంలో అగర్‌బత్తీల తయారీపై గంగాధరలో ఎంపిడిఓ కార్యాలయంలో వృత్తి నైపుణ్యాభివృద్ధి శిక్షణను బుధవారంప్రారంభించారు. జిల్లాలోని ఉపాధి హామీ పథకంలో 100రోజుల పనిది నాలుపూర్తి చేసుకున్న కుటుంబాలలోని నిరుద్యోగ యువతీ యువకులకుశిక్షణ ఇచ్చి వారికి అవకాశాలు కల్పించుటకు శిక్షణ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఎంపిడిఓ దమ్మని రాము మాట్లాడుతూశిక్షణనుసద్వినియోగంచేసుకోవాలని కోరారు. ఎంపిఓ జనార్దన్‌రెడ్డి, డైరెక్టర్ సంపత్, జాబ్స్ డిస్ట్రిక్ట్ మేనేజర్ భార్గవ్, ఏపిఓ లోకేశ్వరి, ట్రైనర్లు తిరుపతి, నాగశ్రీ, అనూష, రమేష్ పాల్గొన్నారు.

# శాతవాహన ఫార్మా కళాశాలలో ఇంటింటా ఇన్నోవేషన్




ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధి: కరీంనగర్‌లోని యూనివర్సిటీ కాలేజీ ఆఫ్ ఫార్మాస్యూటికల్ సైన్సెస్‌లో ఇంటింటా ఇన్నోవేషన్ అవగాహన సదస్సు 6వ ఎడిషన్ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామీణ ప్రాంతాల్లోని నూతన ఆవిష్కరణలకు ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహాన్ని యువత సద్వినియోగం చేసుకోవాలని డిస్ట్రిక్ట్ కో ఆర్డినేటర్ మణిదీప్ విజ్ఞప్తి చేశారు. ఇంటింటా ఇన్నోవేటర్ 2024 కార్యక్రమంలో వారు మాట్లాడుతూ నూతన ఆవిష్కరణలు సమాజానికి, వ్యక్తిగత అభివృద్ధికి ఎంతగానో తోడ్పడతాయని, వాటిని ఉపయోగించుకోవడం ద్వారా యువత ముందుకు వెళ్లగలరని వివరించారు. సదస్సులో పాల్గొన్న అధ్యాపకులు డా.కె.శ్రీశైలం, ప్రిన్సిపాల్ డా.కె.తిరుపతి, అసిస్టెంట్ ప్రొఫెసర్ డా.ఎ.శ్రీనివాస్ నాయక్, కళాశాల ఉపాధ్యాయులు ఈ కార్యక్రమంలో పాల్గొని విద్యార్థులను ప్రోత్సహించారు. ఇంటింటా ఇన్నోవేటర్ 2024 కోసం ధరఖాస్తు ప్రక్రియలో భాగంగా వ్యక్తిగత వివరాలు, ఆవిష్కరణపై 2 నిమిషాల వీడియోను, దానిపై 100 పదాల వివరాలను 9100678543 నంబర్‌కు వాట్సాప్ చేయవచ్చని తెలిపారు. ఆగస్టు 3న ప్రక్రియ ముగుస్తుందని పేర్కొన్నారు.

## గీత విద్యాలయంలో ఘనంగా పోచమ్మ బోనాలు



ప్రజాపక్షం/చొప్పదండి: ఆషాఢ మాసాన్ని పురస్కరించుకుని చొప్పదండి మండల కేంద్రంలోని గీతా విద్యాలయంలో భక్తిశ్రద్ధలతో పోచమ్మ బోనాల పండుగ ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు నెత్తిన బోనాలు పెట్టుకుని పాఠశాల నుంచి ర్యాలీగా వెళ్లి స్థానిక పోచమ్మ దేవతకు పెద్ద సంఖ్యలో బోనాలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు చేసిన నృత్యాలు, పోతురాజుల విన్యాసాలు, ఆహుతులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా పాఠశాల కరెస్పాండెంట్ గుర్రం ఆనందరెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రజలు అత్యంత ముఖ్యమైన పండుగలో బోనాలు ఒకటి అని, భక్తి శ్రద్ధలతో ఎంతగానో ఆనందంగా జరుపుకుంటారన్నారు. ప్రిన్సిపాల్ లింగారావు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## కానిస్టేబుల్ సంతోషకుమార్ కుటుంబానికి సహాయం



ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధి: కానిస్టేబుల్ వేముల సంతోష్ కుమార్ అనారోగ్య కారణాలతో మరణించడంతో తోటి 1996 కళ్యాణ్ డ్యాం తిరుపతి ట్రైనింగ్ సెంటర్ బ్యాచ్‌కు చెందిన కానిస్టేబుళ్లు మిత్రుని కుటుంబానికి అండగా నిలవాలని యాభై అయిదు వేల రూపాయలు ఆర్థిక సహాయం సతీమణికి అందజేశారు. తోటి మిత్రుని మరణం కుటుంబ సభ్యులతో పాటు బ్యాచ్ అందరికీ తీరని లోటని పలువురు పేర్కొన్నారు. సంతోష్ కుమార్ కుటుంబానికి ఎప్పటికీ అండగా ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో శంకర్, వేణు, శ్రీనివాస్, శేఖర్, ప్రభాకర్, రంగారావు, అన్వర్, మోహన్ లాల్, ఫోటో శ్రీను, శేఖర్, సివిల్, పరశురామ్, రామస్వామి, మల్లయ్య, ఒస్కుల శ్రీను తదితరులున్నారు.

## వికసిత్ భారత్ లక్ష్యంగా కేంద్ర బడ్జెట్

ప్రజాపక్షం/చొప్పదండి:నరేంద్ర మోడీ ప్రభుత్వం వికసిత్ భారత్ లక్ష్యంగా పనిచేస్తుందని , దానికనుగుణంగా మంగళవారం ప్రవేశపెట్టిన బడ్జెట్ ఉందని బిజెపి జిల్లా కార్యదర్శి జైపూర్ సత్యనారాయణ అన్నారు. ఈసందర్భంగా బడ్జెట్ పై స్పందిస్తూ అన్ని వర్గాల ప్రజలకు అండగా కేంద్ర బడ్జెట్ రూపొందించారని, దేశానికి అన్నం పెట్టే రైతన్నను రాజు చేయాలనే ఉద్దేశ్యంతో వ్యవసాయ రంగాన్ని ముందుకు తీసుకెళ్లాలనే లక్ష్యంతో నరేంద్ర మోడీ ప్రభుత్వం వ్యవసాయ రంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకురావడానికి బడ్జెట్‌లో పెద్దపీట వేయడం జరిగిందన్నారు. మహిళ సాధికారత దిశగా మహిళలను ప్రోత్సహించడం కోసం ప్రత్యేక శ్రద్ధ చూపారని, బడ్జెట్‌లో మహిళలకు అత్యధిక నిధులు కేటాయించడం అందుకు నిదర్శనమన్నారు. నిరుద్యోగులకు ఉద్యోగ కల్పన, మానవ వనరుల అభివృద్ధి, సామాజిక న్యాయం, ఉత్పత్తి సేవలు, పట్టణాభివృద్ధి, ఇంధన భద్రత, మౌలిక వసతులు, పరిశోధన అభివృద్ధి, అత్యధిక సంస్కరణలు అనేక విషయాలు పరిధిలోకి తీసుకుని కేంద్ర బడ్జెట్‌ను రూపొందించారన్నారు. బడ్జెట్‌ను దేశ ప్రజలు సంతోషంగా స్వాగతిస్తున్నారని ఆయన తెలిపారు.

## నూతన ఉద్యోగులపైనే సింగరేణి భవిత



ప్రజాపక్షం/శ్రీరాంపూర్: సింగరేణి భవిష్యత్తు నూతన ఉద్యోగులపైనే ఆధారపడి ఉందని శ్రీరాంపూర్ ఏరియా జనరల్ మేనేజర్ బి. సంజీవరెడ్డి అన్నారు. కారుణ్య నియామకాలలో భాగంగా గురువారం ఏరియాలో నియామకం పొందిన 7 మంది యువతీ, యువకులకు నియామక పత్రాలు అందజేశారు.ఆయన మాట్లాడుతూ సంస్థ కారుణ్య నియామకాలను చేపడుతూ ఎంతో మందికి ఉపాధి అవకాశాలను కల్పిస్తూ సింగరేణి దక్షిణ భారతదేశంలోనే దేశానికి తలమానికంగా నిలిచిందని కొనియాడారు. కొత్తగా ఉద్యోగంలో చేరుతున్న ఉద్యోగులు సర్వీస్‌లో లైట్ జాబ్ కోసం ప్రయత్నం చేకుండా గైర్హాజరు కాకుండా ఉద్యోగం చేసుకోవాలని కోరారు. క్రమశిక్షణతో ఉద్యోగం చేసుకోవాలని, సింగరేణి లాభాల బాటలో తీసుకురావడానికి కృషిచేయాలని అన్నారు. సింగరేణిలో రెండు తరానికి ఉద్యోగాలు రావడం మీ అదృష్టంగా భావించాలని అన్నారు. సింగరేణి కాలరీస్ కంపెని లిమిటెడ్ ప్రగతి పథంలో వెళ్తుందని దానికి అనుగుణంగా ప్రతీ ఒక్క ఉద్యోగి రక్షణతో కూడిన ఉత్పత్తి సాధించడానికి కృషిచేయాలని చెప్పారు.

## ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి సంరక్షించాలి



ప్రజాపక్షం/చొప్పదండి: ప్రతి ఒక్కరు మొక్కలు నాటి సంరక్షించాలని చొప్పదండి మున్సిపల్ చైర్మన్ గుర్రం నీరజ అన్నారు. చొప్పదండి మున్సిపల్ కమిషనర్ కె.నాగరాజు ఆధ్వర్యంలో వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా పట్టణ పరిధిలోని రోడ్డు వెంబడి మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మొక్కలు మానవాళికి ఎంతో ఉపయోగపడతాయన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు కొట్టె అశోక్, వద్లూరి గంగరాజు, కొత్తూరి మహేష్, మున్సిపల్ సిబ్బంది , మేనేజర్ డి.ప్రశాంత్ కుమార్, ఎన్విరాన్‌మెంట్ ఇంజనీర్ అంజయ్య, వార్డు ఆఫీసర్, నాయకులు పెరమాండ్ల గంగయ్య, కొత్తూరి నరేష్, మహేషుని మల్లేశం రామకృష్ణ తదితరులున్నారు.

## ఇంజనీర్ కోల అన్నారెడ్డి అన్నదానం

ప్రజాపక్షం/కొత్తపల్లి: ప్రముఖ ఇంజనీర్ కోల అన్నారెడ్డి చనిపోయిన తన కుమారుడు జ్ఞాపకార్థం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కరీంనగర్ పట్టణంలో లయన్స్ ఇంటర్నేషనల్ 320 జి ఆధ్వర్యంలో మీల్స్ ఆన్ వీల్స్ ద్వారా ఇంజనీర్ కోల అన్నారెడ్డి కోల లావణ్య కుమారుడు కోల ఆదిత్య రెండవ వర్ధంతి సందర్భంగా మాతా శిశు ప్రభుత్వ ఆసుపత్రి ప్రాంగణంలో 200 మందికి అన్న ప్రసాద వితరణ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఇంజనీర్ కోల అన్నారెడ్డి, జోన్ చైర్మన్ చింతల కిషన్ పటేల్, మ్యాడం శివకాంత్, బట్టు వినోద్ కుమార్, కొజ్జల నవీన్ కుమార్, రంగు రాజు, క్లబ్ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## శంకరపట్నం ఎంపిడివోగా కృష్ణప్రసాద్

ప్రజాపక్షం/శంకరపట్నం: శంకరపట్నం ఎంపిడివోగా పనిచేస్తున్న శ్రీవాణి వరంగల్ జిల్లాకు మంగళవారం బదిలీ కాగా ఆమె స్థానంలో వరంగల్ జిల్లా మంగపేట ఎంపిడివోగా పనిచేస్తున్న కృష్ణప్రసాద్‌ను శంకరపట్నం ఎంపిడివోగా బదిలీ చేశారు. ఈ మేరకు విధుల్లో చేరిన ఎంపిడివోను ఎంపివో బసురుద్దీన్, పంచాయతీ కార్యదర్శులు సన్మానించారు.

## ఆర్ఎంపిలు ప్రథమ చికిత్స మాత్రమే చేయాలి

ప్రజాపక్షం/పెద్దపల్లి రూరల్ : పెద్దపల్లిలో జిల్లాలోని ఆర్ఎంపీ డాక్టర్లు కేవలం ప్రథమ చికిత్స మాత్రమే చేయాలని జిల్లా వైద్యాధికారి డాక్టర్ కె. ప్రమోద్‌కుమార్ అన్నారు. ఆర్.ఎం.పిల అసోసియేషన్ సభ్యులతో ప్రమోద్‌కుమార్ మాట్లాడారు. ఆర్.ఎం.పి.లు వారి పేర్ల ముందు డాక్టర్ అని పెట్టుకోకూడదు, క్లినిక్ లేదా హాస్పిటల్ అని సైన్ బోర్డ్ పెట్టకూడదు, మెడికల్ షాపులు, ల్యాబ్ లు నిర్వహించరాదు, ప్రిస్క్రిప్షన్ వాడరాదు, ఐ.వి. ఫ్లూయిడ్స్ పెట్టకూడదు, యాంటి బయాటిక్స్ లాంటివి మందులు ఇవ్వకూడదు అని ఆదేశించారు. డా. కె.వి. సుధాకర్‌రెడ్డి,ప్రోగ్రామ్ అధికారి,యస్. వెంకటేశ్వర్లు, డిప్యూటి డెమో, ఆర్. యం.పి.అసోసియేషన్ అధ్యక్షులు టి. శ్రీనివాసమూర్తి, తదితరులున్నారు.